

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
సోమవారం | నవంబర్ 06 2023 | www.navatelangana.com

ఇ.పట్నం బరిలో ఎర్ర బావుటా


సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిగా పి.యాదయ్య

- 14 నియోజకవర్గాల అభ్యర్థులను ప్రకటించిన రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని
- మూడోసారి బరిలోకి యాదయ్య
- ఎంపీపీ, జడ్పీటీసీ, చైర్మన్‌గా అనుభవం
- పాషా, నరహరి సారథ్యంలో ప్రజా పోరాటాల్లో చురుకైన పాత్ర


సీపీఐ(ఎం) ఇబ్రహీంపట్నం అభ్యర్థి పి.యాదయ్య

సీపీఐ(ఎం) ఒంటరి పోరుకు సిద్ధమైంది. రాష్ట్ర వ్యాప్తంగా పోటీ చేసేందుకు ప్రకటించిన 17 స్థానాల్లో 14 స్థానాలకు అభ్యర్థులను రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రకటించారు. వాటిలో ఇబ్రహీంపట్నం ఒకటి. ఇబ్రహీంపట్నం సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిగా పి.యాదయ్యను ప్రకటించారు. కమ్యూనిజం అంటే వ్యక్తి కాదు. అంచనాలకు అందని హ్యూమనిజం. ప్రజల కోసం ప్రజలే ఏర్పర్చుకున్న ప్రజల శక్తి. శ్రమ వలన కష్టజీవుల కండ్లల్లో ఏర్పడిన ఎరుపు నుంచి పుట్టిన జెండానే మన ఎర్రజెండా. సరైన సిద్ధాంతాలతో నిక్కచ్చి నిబంధనలతో.. అవినీతితో నిరంతరం పోరాడుతూ.. ప్రజల తరుపున నిలిచిందే ఈ జెండా. స్వ ప్రయోజనాలే అజెండాలుగా.. ఆధిపత్యం కోసం ఆరాట పడుతూ.. పార్టీలన్నీ ఎదుగుతుంటే.. ఓట్ల కోసం, నోట్ల కోసం కాకుండా ప్రజల కష్టాలను, బాధలను తమ భూజాన మోస్తూ.. ప్రజల శ్రేయస్సే ప్రధాన ఎజెండాగా ముందుకు పోతుంది సీపీఐ(ఎం). ఆ పోరాట శక్తే అభ్యర్థిగా పి.యాదయ్యను ప్రకటించింది. ఆయనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు సీపీఐ(ఎం) విజ్ఞప్తి చేస్తుంది.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి





మంచాల మండలం చెన్నారెడ్డిగూడ గ్రామంలో మధ్య తరగతి రైతు కుటుంబంలో యాదయ్య జన్మించారు. పగడాల వెంకటమ్మ-రాములు తల్లిదండ్రులు. యాదయ్య తన స్వగ్రామంలో ప్రాథమిక విద్య, ఆరుట్లలో హైస్కూల్ విద్య, ఇబ్రహీంపట్నం ఇంటర్మీడియట్, నగరంలోని కోఠి ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ చేశారు. అనంతరం విద్యావంతుడైన యాదయ్య తెలంగాణ సాయుధ పోరాట యోధులు కృష్ణమూర్తి, పోచమోని జంగయ్య, శ్రీరాం వెంకటయ్య, అడివయ్య, జిల్లా నాయకులు పి.జంగారెడ్డి సారథ్యంలో ఉద్యమంలోకి వచ్చారు. వారి నాయకత్వంలోనే ఉద్యమ ఓనమాలు దిద్దారు.

రాజకీయ నేపథ్యం :

పగడాల యాదయ్య 1987లో డీవైఎఫ్ఐలో పని చేశారు. డీవైఎఫ్ఐ మండల కార్యదర్శిగా, జిల్లా ఉపాధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించారు. 1990లో వ్యకాస బాధ్యతలు చేపట్టారు. 1992-1995 వరకు అరుట్ల పీఏసీఎస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఆ బాధ్యతలు చూస్తూనే 1993లో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు. ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొంటుండడంతో ఆరుట్ల గ్రామ పంచాయతీ కింద ఉన్న చెన్నారెడ్డిగూడ, బండలేమూర్ నుంచి యువకులకు అవకాశం కల్పించాలని పార్టీ విస్తరణలో భాగంగా చురుకైన పాత్ర పోషిస్తున్న క్రమంలో డీవైఎఫ్ఐ బాధ్యతలు చూస్తున్న యాదయ్య 1989లో సీపీఐ(ఎం) నేతలు పాషా, నరహరి హత్య సందర్భంగా పార్టీని రక్షించుకునేందుకు, కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం నింపడంలో రాష్ట్ర నాయకులు మధు, జిల్లా నాయకులు పి.జంగారెడ్డి తరువాత యాదయ్య ప్రముఖ భూమిక పోషించారు. అనంతరం 1995లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆరుట్ల ఎంపీటీసీగా ఎన్నికై 2000 వరకు మంచాల ఎంపీపీగా పని చేశారు. 2001-2006 వరకు మంచాల జడ్పీటీసీగా పని చేశారు. ప్రజాప్రతినిధిగా

మిగతా 2లో...

కాంగ్రెస్ పాలన రావాలి మన బతుకులు మారాలి

- కాంగ్రెస్ షాద్‌నగర్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్
- జోరుగా ఎన్నికల ప్రచారం, పార్టీలోకి భారీగా చేరికలు

3లో...

కాబోయే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే..

- నేడు కొడంగల్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు
- కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి

6లో...



ఇక్కడున్న వారికి దమ్ములేక

ఢిల్లీ నుండి పిలిపించుకుంటున్నారు

- మన తెలంగాణలో మన జెండానే ఎగరాలి
- వేరే జెండాలతో మనకు పని లేదు
- ఢిల్లీ దొరలకు, నాలుగు కోట్ల ప్రజానికి జరిగే పోరాటం
- సింహం సింగిల్‌గానే పోటీ చేస్తుంది
- ఎవరి మద్దతూ మాకొద్దు
- ఐటీ, శాఖ మంత్రి కె.తారక రామారావు



నవతెలంగాణ-షాద్‌నగర్

తెలంగాణలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ వారికి బీఆర్ఎస్‌తో పోటీపడే దమ్ములేక ఢిల్లీ నుంచి పిలిపించుకుంటున్నారని, ఢిల్లీ ఉండే వారికి మనతో ఏమి పని అని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్యయాదవ్‌తో షాద్‌నగర్‌లో రోడ్డు షో నిర్వహించారు. అనంతరం ముఖ్య కూడలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. షాద్‌నగర్ నెల రోజుల క్రితమే వచ్చానని, అంజన్న పిలవడం ద్వారానే మరొక్కసారి వచ్చినట్టు తెలిపారు. తెలంగాణ కోసం 2001 నుంచి 2014 వరకు పోరాటం చేస్తే కాంగ్రెస్‌కి భవిష్యత్తు ఉండదని తెలంగాణ ఇచ్చారే తప్ప

మిగతా 2లో...

బెల్లం, మధ్యం స్వాధీనం

నవతెలంగాణ-మహేశ్వరం

నాటు సారాయికి సంబంధించిన మధ్యం బెల్లాన్ని మహేశ్వరం ఎక్సైజ్ శాఖ పోలీసులు దాడులు జరిపి స్వాధీన పరుచుకున్నారు. ఎక్సైజ్ సీఐ వీణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపద్యంలో మహేశ్వరం, కందుకూరు మండలాలలోని పలు అనుమానిత ప్రాంతాలలో దాడులు చేయగా సుమారు 1600 లీటర్ల బెల్లం పానకం, 1.85 జేఎంఎల్, 15.8 లీటర్ల మధ్యంను స్వాధీనం చేసుకున్నారు. బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. బాధ్యులపై కేసులు నమోదు చేశారు. మద్యం నిలువలపై అనుమానం ఉంటే మహేశ్వరం ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌లో సమాచారం అందించాలని ఆమె తెలిపారు.

మహేశ్వరం బీఫామ్ కేఎల్‌ఆర్‌కే..

- గాంధీ భవనంలో కేఎల్‌ఆర్ సమీప బంధువుకు బీ ఫామ్ అందజేత

నవతెలంగాణ-కందుకూరు

మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ బీ ఫామ్ కిచెన్నగారి లక్ష్మారెడ్డి సమీప బంధువుకు ఆదివారం గాంధీ భవనంలో అధిష్టానం అందజేశారు. తనకే కాంగ్రెస్ బీఫామ్ ఇస్తారని ఆశతో ఉన్న పారిజాత నరసింహారెడ్డి శనివారం మహేశ్వరంలో ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. తనకి టికెట్ వస్తుందని ఆశతో ఉన్న చిగురింత పారిజాతానికి ఆశలు గల్లంతయ్యాయి. బీఫామ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి కేటాయించడంతో చిగురింత పారిజాతనరసింహారెడ్డి నిర్ణయం ఏ విధంగా ఉంటుందో చూడాలి. గ్రామ గ్రామానా పార్టీ సభలు సమావేశాలు నిర్వహి స్తూ కేఎల్‌ఆర్ ముందుకు సాగుతున్నారు. తనకే టికెట్ ఇస్తారని ఆయన గతంలోనే తెలిపారు. చిగురింత పారిజాత నరసింహారెడ్డి అభిమానులు సమిష్టి కషితో కాంగ్రెస్ పార్టీకి ప్రచారం చేస్తారా చేయరా వేచి చూడాలి.

కార్యకర్తలు గడపగడపకూ వెళ్లాలి

- మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి



నవతెలంగాణ-కొడంగల్

కాంగ్రెస్ విజయం సాధించాలంటే కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లాలని గుర్నాథ్‌రెడ్డి అన్నారు. కొడంగల్ మండలంలోని చిన్నదిగామ, బురుజుఖా న్‌పల్లి గ్రామాల్లో పార్టీ గ్రామ నాయకులు దత్తు స్వామి, అబ్దులప్పలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు శక్తి వంచన లేకుండా పనిచేయాలని కోరారు. పార్టీ మేనిఫెస్టోలోని అంశాలను వివరించాలని తెలిపారు.

కాసాని జ్ఞానేశ్వర్‌ని కలిసిన కొప్పుల మహేష్ రెడ్డి



నవతెలంగాణ-పరిగి

టీడీపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ నేత కాసాని జ్ఞానేశ్వర్, కాసాని వీరేష్‌ను పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి హైదరాబాద్‌లో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడారు.

రామ్మోహన్ రెడ్డి బీఫాం అందజేత



నవతెలంగాణ-పరిగి

హైదరాబాద్ గాంధీ భవన్‌లో పరిగి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి బి-ఫారం అందుకున్నారు. ఏఐసీసీ సెక్రెటరీలు విష్ణునాత్, మన్సూర్ అలీ చేతుల మీదుగా టీపీసీసీ మెంబర్ డాక్టర్. టి. రితిక్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా రితిక్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అభ్య ర్థిగా రామ్మోహన్‌రెడ్డి 3వ సారి రాబోయే ఎన్నికల్లో పోటీ చేయడం గర్వంగా ఉందని అన్నారు. ఈ ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.

ఇ.పట్నం బరిలో ఎర్ర బావుటా

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నతాధికారులతో చనువుగా మెలగడం, ప్రభుత్వం నుంచి విరివిగా నిధులు తీసుకువచ్చి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు. ఆ బాధ్యతల్లో ఉంటూనే పార్టీలో విచ్ఛిన్నకర శక్తుల వల్ల ఉద్యమానికి తీవ్ర నష్టం కలిగించిన సందర్భంగా సీపీఐ(ఎం) మండల కన్వీనర్ బాధ్యతలు చూశారు. నాటి నుంచి జిల్లా కమిటీ సభ్యునిగా, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడిగా పని చేస్తున్నారు. ఇటు వృత్తిదారుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులుగా కొనసాగారు.

సాయుధ పోరాట బావజాలానికి ఆకర్షితులై ఉద్యమంలోకి వచ్చిన తరువాత అంచలంచెలుగా ఎదుగుతూ పార్టీలకతీతంగా మంచి పేరు గడించారు. ఈ కాలంలో భూపోరాటాలు ఉధృతంగా జరిగాయి. అనేక భూపోరాటాల్లో పని చేశారు. ఎంపీపీగా, జడ్పీటీసీగా ఉంటూ కూలీ రెట్లపెంపు, పాలధరల పెంపు కోసం ఉద్యమాలు నిర్వహించారు. 1992లో రాచకొండలో ఏర్పాటు చేయాలనుకున్న ఫీల్డ్ ఫైరింగ్‌రేంజ్‌కు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించారు. నాటి జిల్లా కలెక్టర్ సతీష్‌చంద్రను ఒప్పించి మండల వ్యాప్తంగా వేస్ట్‌ల్యాండ్ డెవలప్‌మెంట్



పథకాన్ని తీసుకువచ్చారు. సుమారు రూ.60కోట్ల మేర నిధులు రాబట్టారు. భూగర్భజలాల పెంపుకోసం చెక్‌డ్యాంలు, ఊటకుంటలు, పర్క్యులేషన్ ట్యాంకులు, వాలు కట్టలు నిర్మాణం విరివిగా చేపట్టారు. వనరంగ తోటల పెంపకం చేపట్టి ఐఎఎస్ అధికారులతో ప్రశంసలందుకున్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు చెందిన ప్రభుత్వ బంజారు, సీలింగ్‌భూముల అభివృద్ధి కోసం 400బావుల తవ్వించారు. అప్పటి వరకున్న మట్టిరోడ్లను బీటీ రోడ్లుగా, రోడ్లే లేని గ్రామాలకు మట్టిరోడ్లుగా, లింకురోడ్ల అభివృద్ధికి కృషి చేశారు. నేడు ఆ రోడ్లనే మరమ్మతులు చేసేందుకు కూడా ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకుండా పోయింది. ఎంపీపీగా ఉన్న తరుణంలోనే జిల్లాలో డ్వాక్రా గ్రూపుల ఏర్పాటులోనే మంచాల మండలాన్ని పతాక శీర్షికలో నిలిపిన ఘనత సీపీఐ(ఎం)దే.

2005లో కృష్ణా తాగునీటి కోసం జరిగిన చలో హైదరబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు క్యాడర్‌ను సమీకరించడంలో నాయకత్వంతో పాటు కృషి చేసి విజయం సాధించారు. 130 ప్రభుత్వ శాఖలపై పట్టున్న యాదయ్య సీపీఐ(ఎం) పార్టీ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగుతున్నారు. నియోజకవర్గం సమగ్రాభివృద్ధి జరగాల్సిన అవసరముంది. ఈ ప్రాంతంలోని చెరువులు, కుంటలు నింపాలి. విద్యాకేంద్రంగా ఉన్న ఇబ్రహీంపట్నంలో పీజీ కళాశాల ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరముంది. సైన్స్‌రంగంగా అభివృద్ధి జరగాలి. ప్రతీ ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి రూ.20లక్షల రుణాలు షరతులు లేకుండా అందజేయాలి. పాలిటెక్నిక్ కళాశాల స్థాపన జరగాలి. డిగ్రీ కళాశాల నిర్మాణం పూర్తి చేసుకోవాలి. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే పరిశ్రమల స్థాపన జరగాలి. మహిళలకు స్వయం ఉత్పత్తుల ప్రోత్సాహం కల్పించాలి. ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు, యువత, మహిళలు, కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు సంయుక్తంగా ఉద్యమించాలి. ఇందుకు సీపీఐ(ఎం) అభ్యర్థి పి.యాదయ్యను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఇక్కడున్న వారికి దమ్ములేక ఢిల్లీ నుండి పిలిపించుకుంటున్నారు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ మీద ప్రేమతో కాదని అన్నారు. మన తెలంగాణలో మన జెండానే ఎగరాలని, మన జెండా ఉండగా వేరే జెండాలతో మనకు పనిలేదని తెలిపారు. మన పరిపాలన మనమే కోసాగిద్దామని, ప్రతి చిన్నపనికి ఢిల్లీ వెళ్లాల్సిన పని మనకు లేదని అన్నారు. తెలంగాణ రావడం కోసం కాంగ్రెస్ తో కొట్లాడమని, తెలంగాణ వచ్చాక 2014 నుండి 2023 వరకు బీజేపీతో కొట్లాడుతున్నామని అన్నారు. ఢిల్లీ దొరలు ఏమి చేస్తారో చూద్దామని, మన ఇంట్లో ఏమైనా గొడవలు ఉంటే మనం సక్కబెట్టుకుందామని అన్నారు. 2001 సంవత్సరం నుంచి పార్టీలో అంజన్న ఉన్నాడని, అందరితో కలుపుకుని వెళ్లే అంజన్న కు అందరి మద్దతు ఉండాలని అన్నారు. సాగునీరు, తాగునీరు అందిందని, రైతును రాజును చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కేసీఆర్ మూడవ సారి అధికారంలోకి వస్తే అమలు చేసే విషయాలు వివరించారు. షాద్‌నగర్‌కు సాగునీరు అందజేస్తామని వివరించారు. మోడీ పదిహేను లక్షలు ఇస్తామని చెప్పి డబ్బాల ఓట్లు వేయించుకుని వేయలేదని గుర్తు చేశారు. కేసీఆర్ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారని అన్నారు. అద్భుతమైన నాయకుడు కేసీఆర్ మన వెనక ఉండగా ఎవరు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. గతంలో మహబూబ్ నగర్ ఒక్క మెడికల్ కాలేజి లేదని కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఐదు మెడికల్ కాలేజీలు తీసుకువచ్చారని తెలిపారు. సింహం సింగిల్ గానే పోటీ చేస్తుందని ఎవరి మద్దతు



మాకొద్దని అన్నారు. చిన్న చితక పనులు చేయనంత మాత్రాన అలగనవసరం లేదని, మూడవసారి గెలిచిన తరువాత పెండింగ్‌లోఉన్నా ప్రతీ పనిని చేయించుకుందామని తెలిపారు.

అంతకు ముందు జడ్పీ వైస్ చైర్మన్ నవీన్ రెడ్డి, కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్‌లు వారి అనుచరులతో కలిసి భారీ ఎత్తున పార్టీలో చేరారు. వారికి కేటీఆర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం చైర్మన్ వల్యా నాయక్,సహకార పరపతి సంఘం చైర్మన్ రాజవర ప్రసాద్ రావు,జడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్, కేశంపేట ఎంపీపీ రవిందర్ యాదవ్, ఫరూఖ్‌నగర్ ఎంపీపీ ఖాజా ఇంద్రిస్, కొత్తూర్ జడ్పీటీసీ ఎమ్మె శ్రీలత సత్య నారాయణ, మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్, కొత్తూర్ మున్సిపల్ చైర్మన్ బాతుక లావణ్య దేవేందర్, సయ్యద్ ఇబ్రహీం, యువ నేత మురళి యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజన్ మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

'ఎన్ని' కళలు

చికెన్ కొట్టు.. ఓట్లు పట్టు..



పరిగి పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా కోడంగల్ చౌరస్తాలో ఓ టిఫిన్ సెంటర్‌లో పూరీలను వేశారు. అనంతరం చికెన్ సెంటర్‌లో చికెన్‌ను కొట్టారు.

నవతెలంగాణ-పరిగి

ప్రధాన పార్టీల అభ్యర్థులకు చేరికల జ్వరం..!

- ఎవరు ఏ పార్టీలో ఉంటారో అయోమయం
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చేరికల వణుకు
- చేరిన లీడర్లు గంటసేపు ఉండని వైనం
- కంగు తింటున్న ఇరు పార్టీల క్యాడర్

నవతెలంగాణ-యాచారం

ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలో ప్రధాన పార్టీల అభ్యర్థులకు చేరికల పర్వం నుంచి జ్వరం పట్టుకుంది. తెల్లవారిసరికి ఎవరు ఏ పార్టీలో ఉంటారో నాయకుల్లో మాత్రం అయోమయం నెలకొంది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నుంచి చేరికల పర్వం జోరుగా కొనసాగుతోంది. ఈ పరిస్థితి ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలలో కనిపిస్తుంది. ఇటు కాంగ్రెస్ నుంచి గాని, బీఆర్ఎస్ నుంచి గాని చేరేటప్పుడు ఆర్భాటాలతో పార్టీలు మారుతున్నారు.



ఒక పార్టీ నుంచి ప్రలోభాలకు గురిచేసి మరో పార్టీ వారు చేర్పించుకుంటున్నారు. ఇవాళ పార్టీ మారిన వారు తెల్లారేసరికి సొంతగూటికి చేరుకుంటున్నారు. ఈ విషయంలో క్యాడర్ కంగుతినే పరిస్థితి ఏర్పడింది.

పార్టీలు మారే వారు అంగు ఆర్భాటాలతో పత్రికా ప్రకటనల ద్వారా చేరికలు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ చేరికల విషయంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు కొంగు తింటున్నారు. ఎదుటి పార్టీ ముందు తమ బలాబలాలను నిరూపించుకు నేడి కోసం ప్రలోభ పెట్టి చేరికలు చేస్తున్నారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రధాన పార్టీలకు చెందిన లీడర్లు తమ నాయకుని మెప్పుకోసం చేరికల పర్వాన్ని కొనసాగిస్తున్నారు. ఎందుకు అనుగుణంగా యాచారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామానికి ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆడాల గణేష్ అంగు ఆర్భాటాలతో కాంగ్రెస్‌లో చేరారు. తెల్లారేసరికి గులాబీ గూటికి చేరి క్యాడర్ నంత అయోమయానికి గురి చేశారు. మొత్తం మీద ప్రధాన పార్టీల లీడర్లు ప్రలోభాల పేరుతో చేరికల పర్వాన్ని కొనసాగిస్తున్నారు. కొత్తగా చేరిన వారి నుంచి ప్రధాన పార్టీల అభ్యర్థులకు స్పష్టమైన భరోసా లభించడం లేదనే చెప్పొచ్చు. ఈ చేరికలతో ఏ పార్టీ అభ్యర్థి కొంప ముంచుతారోనని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో మాత్రం చేరికల పర్వం జోరుగా కొనసాగుతుంది.



కాంగ్రెస్ పాలన రావాలి..మన బతుకులు మారాలి





- ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్

నవతెలంగాణ-షాద్‌నగర్

తెలంగాణ ప్రజల 60 ఏండ్ల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేరుస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని ఇచ్చిందని ఉద్యమ నేతగా కేసీఆర్‌ను నమ్మి రెండు పర్యాయాలు అధికారం ఇస్తే ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసి తన కుటుంబ ఆస్తులను పెంచుకున్నాడని షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ మండిపడ్డారు. ఆదివారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ స్కీంలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం చిల్కమర్రి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాడని తెలంగాణ ప్రజల ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షను నిర్వీర్యం చేస్తున్నాడని, రాష్ట్రంలో ఆదాయ వనరులను దోచుకుని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో ప్రతి ఒక్కరికి ఇండ్లు, రేషన్ కార్డులు, ఉచిత కరెంటు, నిత్యావసరాల సరుకులు ప్రతి ఇంటికి సంక్షేమం అందించినట్టు గుర్తు చేశారు. నేడు కేసీఆర్ పాలనలలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని విమర్శించారు. నిరుపేదలకు ఇండ్లు ఇయ్యలేదని రేషన్ కార్డు ఇవ్వలేదని పింఛన్ ఇవ్వలేదని మండిపడ్డారు. రైతులను మహిళలను సైతం మోసం చేశాడని మండిపడ్డారు. కేసీఆర్‌ను రెండు పర్యాయాలు నమ్మి ఓట్లేసి గెలిపిస్తే ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశాడని, ఇక కేసీఆర్‌ను ప్రజలు నమ్మలేరని కాంగ్రెస్ పాలనను కోరుకుంటున్నారని ప్రజల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ స్కీమ్లతో అధికారంలోకి రాబోతున్నామని అన్నారు. అధికారంలోకి రాగానే కేసీఆర్ అవినీతి భాగవతాన్ని బయటపెడుతామని హెచ్చరించారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి

బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం చిలకమర్రి గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని వీర్లపల్లి శంకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. శంకరన్న నమ్మిన వ్యక్తులకు అండగా నిలిచే వ్యక్తని కార్యకర్తల కష్టాలను తనవిగా భావించి సమస్యను పరిష్కరించే వరకు అండగా నిలిచేవాడని కొనియాడారు. నేడు కాంగ్రెస్ పార్టీ శంకరన్నకు మంచి అవకాశాన్ని కల్పించిందని తన గెలుపు కోసం శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గాలి వీస్తోందని అధికార బీఆర్ఎస్ పార్టీ పతనం తప్పదని అన్నారు. శంకరన్న గెలుపులో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని వివరించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో శంకరన్నను గెలిపించాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో సింగిల్ విండో డైరెక్టర్ చెన్నకేశవులు, గురువేందర్, శ్రీశైలం, రమేష్, మహేష్ వార్డు సభ్యులు సుగుణ ఉన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీలు వెంకట్రాంరెడ్డి, విశాల శ్రవణ్ రెడ్డి, ఎంపీటీసీలు అరుణ అంజయ్య గౌడ్, భార్గవ్ కుమార్ రెడ్డి, కావలి శ్రీశైలం, సర్పంచులు మధులత మోహన్, శివారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బాలరాజ్ గౌడ్, నాయకులు సత్తయ్య, అందేమోహన్, రాజేష్ గౌడ్, అశోక్, కర్ణేకోట రమేష్, అడివయ్య,కన్నా, రాజు, అమరెందర్ రెడ్డి, రాజశేఖర్, ప్రవీణ్, రమేష్, కండ్లపల్లి నర్సింలు, అంతారం బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రాహీంపట్నం గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

- కాంగ్రెస్‌లో చేరిన పీఏసీఎస్ డైరక్టర్, మాజీ వైస్ ఎంపీపీ
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి

నవతెలంగాణ-మంచాల

ఇబ్రహీంపట్నం గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదివారం కాంగ్రెస్ నాయకులు కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో పీఏసీఎస్ డైరక్టర్ జెనీగ వెంకటేష్, చెన్నరెడ్డిగూడ సర్పంచ్ అంబోత కిషన్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల మల్లేష్ తమ అనుచరులతో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 ఏండ్ల నుంచి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధిలో పూర్తిగా వెనకపడి పోయిందని అన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. పార్టీలో చేరిన వారిలో చెన్న రెడ్డి గూడ ఉప సర్పంచ్ పిడుగు పరమేశ్, లక్ష్మణ్ నాయక్, గ్యార దేవేందర్, భాస్కర్ తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షులు ఎడమ నరేందర్ రెడ్డి, నాయకులు వేదిరే హనుమంతు రెడ్డి, చీమల జంగయ్య , బానవత్ శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.



సబితమ్మ విజయం ఖాయం

జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి

నవతెలంగాణ-కందుకూరు

సబితమ్మ విజయం ఖాయమని, రాష్ట్రంలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కందుకూర్ గ్రామంలో గడపగడపకూ వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహేశ్వరంలో సబితమ్మ గెలుపు ఖాయమని, కేవలం మెజార్టీ కోసమే కృషి చేస్తున్నట్టు తెలిపారు. అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని తెలిపారు. రాబోయే ఐదేళ్లలో మరింత అభివృద్ధి చేసి కందుకూరు ప్రాంతాన్ని మరింత ఉన్నత స్థితికి తీసుకెళ్తామని అన్నారు. రాబోయే రోజుల్లో కందుకూరు వరకు మెట్రో రైలు, మెడికల్ కళాశాల ఏర్పాటు కాబోతున్నాయని అన్నారు. కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మన్నే జయేందర్, ఎంపీటీసీ ఫోరమ్ అధ్యక్షులు సురసాని రాజశేఖర్ రెడ్డి,మాజీ పీఏసీఎస్ చైర్మన్ ర్యాపాకు ప్రభాకర్ రెడ్డి, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల కార్తీక్, బొక్క దీక్షిత్ రెడ్డి, ఢిల్లీ శ్రీధర్, గణేష్, హనుమంత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రాములు, కృష్ణరెడ్డి పాల్గొన్నారు.



'ఒక్క అవకాశం భీమ్ భారత్‌కు ఇవ్వండి'



నవతెలంగాణ-చేవెళ్ల

ఒక్క అవకాశం పామెన భీమ్ భారత్ అన్నకు ఇస్తే మనల్ని మంచిగా చూసుకునే వ్యక్తిని సంపాదించుకుంటామని పిఎసిఎస్ చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలోని వివిధ కాలనీలలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు పని చేయాలన్నారు. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని సూచించారు. నెల రోజులు కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడితే ప్రజలకు, రైతులకు, నాయకులకు ఎంతోమేలు జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో సమన్వయ కమిటీ అధ్యక్షులు చింపుల సత్యనారాయణరెడ్డి, చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజా ఆగిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, పడాల రాములు, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, పీసీసీ సభ్యులు జనార్దన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు పడాల ప్రభాకర్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, మాజీ సర్పంచ్ దవల్ గారి గోపాల్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు బండారి వెంకట్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, నాయకులు ప్రభాకర్, పాండు, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ గుడుపల్లి పెంటారెడ్డి, గోపాల్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-శంకరపల్లి

కుటుంబ కలహాలు, రెండో పెండ్లి విషయం భార్యకు తెలిస్తే పరువు పోతుందని మరోపక్క ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక క్షణికావేశంతో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం సాయంత్రం శంకర్పల్లి మండల పరిధిలోని జన్వాడలో జరిగింది. మోకిలా ఎస్ఐ కోటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం శంకర్పల్లి మండలంలోని జన్వాడ గ్రామానికి చెందిన వడ్ల అంబయ్యచారి(37) మృతుడికి 2013లో హైదరాబాదులోని రాంనగర్‌కు చెందిన నందినితో వివాహం జరిగింది. వీరికి ముగ్గురు కుమారులు. కాగా ఐదు సంవత్సరాల క్రితం ఎవరికి తెలియకుండా వరంగల్ జిల్లా యాదగిరిగుట్టకు చెందిన కృష్ణవేణితో రెండవ వివాహం చేసుకున్నాడు. అప్పటినుంచి ఎవరికి తెలియకుండా మానేజు చేస్తూ వస్తున్నాడు. ఆదివారం కృష్ణవేణి గ్రామానికి వస్తున్న విషయం తెలుసుకొని పంచాయతీ పెట్టి మాట్లాడుకుందామని పక్క గ్రామమైన మేకాన్‌గడ్డ దగ్గర ఉండమని బట్టలు మార్చుకుని వస్తానని చెప్పి రెండో పెండ్లి విషయం తన భార్యకు గ్రామస్తులకు తెలుస్తుందేమోనని భయపడి ఆర్థిక ఇబ్బందులకు తట్టుకోలేక మనస్థాపానికి గురై రెండో అంతస్తుకు వెళ్లి ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రెండో భార్యకు ఒక బాబు ఉన్నాడు. అంతకు ముందు ఆమెకు వివాహం జరిగింది. ఆమె మొదటి భర్తతో విడాకులు తీసుకున్నది. ఈ మేరకు మోకిలా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

సబితమ్మకు పెరుగుతున్న జన ఆదరణ



- బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-కందుకూరు

సబితమ్మకు రోజురోజుకు జన ఆదరణ పెరుగుతుంది. అడుగడుగునా ప్రజలు స్వాగతం పలుకుతున్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నుంచి వచ్చే నాయకులకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి మంత్రి ఆహ్వానిస్తున్నారు. మండల పరిధిలోని నేదునూర్, మన్నెగూడ, మహేశ్వరం మండలం కేసీ తండా,మన్సన్ పల్లి గ్రామాలకు, సరూర్ నగర్ డివిజన్లకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, యువత పెద్ద ఎత్తున ఆయా పార్టీలకు రాజీనామా చేసి, బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సబితాఇంద్రారెడ్డి సమక్షంలో ఆదివారం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికలు రాగానే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచకుండా, ఫలితాలు రాగానే పెంచుతారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే 400 కే గ్యాస్ అందిస్తారని అన్నారు. 2 వేలు ఉన్న ఆసరా పింఛన్లు పెంచుతున్నట్టు తెలిపారు. రానున్న కాలంలో శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి తుక్కుగూడ మీదుగా కందుకూరు వరకు రూ.6600 కోట్లతో మెట్రో నిర్మాణం చేపడతామన్నారు. నియోజకవర్గంలో రూ.176 కోట్ల భారీ నిధులతో మెడికల్ కళాశాలకు శంకుస్థాపన చేసినట్టు తెలిపారు. వచ్చే విద్య సంవత్సరం నుంచి అందుబాటులోకి వస్తుందన్నారు. 6 కోట్లతో మహేశ్వరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 50 పడకలుగా అప్ గ్రేడ్ చేసినట్టు తెలిపారు. అదేవిధంగా 16 పల్లె దవాఖానలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలో రూ.280 కోట్ల భారీ నిధులతో విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చామని పేర్కొన్నారు.40 కోట్లతో అర్బన్ ఫారెస్ట్ పార్కులను అభివృద్ధి చేసినట్టు తెలిపారు. పురాతన దేవాలయాల అభివృద్ధికి రూ.10 కోట్లు, రూ.450 కోట్లతో రోడ్ల అభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ.284 కోట్లు, దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రూ.160 కోట్ల నిధులతో పనులు చేపట్టినట్టు మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉన్ని వెంకటయ్య, సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి, నాయకులు సోలిపేట అమరేందర్ రెడ్డి, దేవాలయ చైర్మన్ కళ్యాణ్ కార్ రూప్ చందర్, బీఆర్ఎస్ ఇన్‌చార్జి వెంకటేష్ గౌడ్, గ్రామ అధ్యక్షులు పరికిటి మనోహర్, మల్లీ శ్రీధర్, మిద్ద గణేష్, ఎండీ నయీమ్ చంద్రయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.



ఆశీర్వదించి సేవ చేసే భాగ్యం కల్పించండి

- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి

నవతెలంగాణ-కేశంపేట

ప్రజాసేవ చేయాలన్న లక్ష్యంతో మీ ముందుకు వచ్చాను. సింహం గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించి ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి (పివిఆర్) ప్రజలను కోరారు. ఆదివారం కేశంపేట మండల కేంద్రంతో పాటు తొమ్మిదిరేకుల, లింగంధన, కాకునూరు గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో మహిళలు, ప్రజలు విష్ణువర్ధన్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో సేవా కార్యక్రమాలతో మీఇంటి మనిషిగా మీకు దగ్గరయ్యానన్నారు. మీ ఆశీర్వాదం ఉంటే మరిన్నో కార్యక్రమాలతో ముందుకు వస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తన మ్యానిఫెస్టోని చదివి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పసుల నర్సింహా యాదవ్, కోడిచర్ల సర్పంచ్ వెంకట్ రెడ్డి,ఆకుల ప్రదీప్, ఐలయ్య, తిరుపతి కుమార్ ముదిరాజ్, నరేందర్ రెడ్డి, హన్మంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,గోపాల్ రెడ్డి,సుభాష్, అనిల్,సంగెం శ్రీను, జగదీశ్వర్ రెడ్డి, మహేష్, అనేమోని కృష్ణ యాదవ్, పారేష యాదవ్, దాసరి యాదయ్య యాదవ్, దాసరి మల్లేష్, నక్క శ్రీనివాస్, అల్లం ప్రతాప్, తోట కృష్ణయ్య, టీ వెంకటయ్య, బి నర్సింహా యాదవ్, దుర్గం అమ్రేష్ యాదవ్, మహిళలు, పీవీర్ అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టండి

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య సతీమణి కాలే జయమ్మ

నవతెలంగాణ-శంకరపల్లి

సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టండని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సతీమణి కాలే జయమ్మ అన్నారు. ఆదివారం శంకర్పల్లి మండలంలోని ఇంద్రారెడ్డి నగర్ కాలనీలో గ్రామ సర్పంచ్ రవీందర్ గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కురుమ వెంకటేష్, వార్డు సభ్యులు వై, ప్రవీణ్ కుమార్, చిట్టెమ్మలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మరోసారి సంక్షేమ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఆరు గ్యారెంటీలతో ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, మండలాధ్యక్షుడు కావలి గోపాల్ నాయకులు ఒగ్గు అంజయ్య, గోపాల్ నాయక్, శారద, నరసింహ గౌడ్, కిరణ్ గౌడ్, బాలరాజు గౌడ్ తదితరులు ఉన్నారు.



తిరుగులేని శక్తిగా బీఆర్ఎస్

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- మాల్‌లో బీజేపీ నుంచి భారీగా చేరికలు
- ఇబ్రహీంపట్నంలో గులాబీ గెలుపు తథ్యం

నవతెలంగాణ-యాచారం

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో తిరుగులేని శక్తిగా బీఆర్ఎస్ ఎదిగిందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం యాచారం మండల పరిధిలోని మాల్ బీజేపీ నుంచి భారీగా బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషన్ రెడ్డి నియోజకవర్గంలో గులాబీ గెలుపు తద్యమని అన్నారు. మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అధికారం చేపడతారని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ మునిగిపోయే నావ అని ఎద్దేవా చేశారు. మళ్లీ ఎన్నికల్లో నాలుగోసారి విజయకేతనం ఎగరవేస్తానని చెప్పారు. గులాబీ గెలుపును ఆపే శక్తి ఏ పార్టీలకు లేదని ఆయన పేర్కొన్నారు. ప్రజా సంక్షేమంలో రాష్ట్ర ప్రభుత్వం ముందంజలో ఉందని తెలియజేశారు. అందుకే రాష్ట్ర ప్రజలంతా గులాబీ జెండా వైపు ఉన్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పి భాష, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ గెలుపు ఖాయం



- గ్రామాల్లో విస్తృత ప్రచారం
- బీఆర్ఎస్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దు
- కాంగ్రెస్ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి భీమ్ భరత్

నవతెలంగాణ-మొయినాబాద్

మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, మోసగాళ్లకు బుద్ధి చెప్పే అవకాశం వచ్చిందని కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుని మోసగాళ్లకు బుద్ధి చెబుదామని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి భీమ్ భరత్ అన్నారు. ఆదివారం మండలంలోని పెద్ద మంగళారం, అమీర్‌గూడ మొయినాబాద్, కనకమామిడి, కంచిమోనిగూడెం, వెంకటాపూర్ సజ్జన్పల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం చేపట్టింది. మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ విస్తృత ప్రచారంలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భీమ్ భరత్ కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. నియోజకవర్గంలో రోజురోజుకీ ఆయనకు ఆదరణ పెరుగుతుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి భీమ్ భరత్ మాట్లాడుతూ పదేండ్లుగా అధికార పార్టీ మాయ మాటలు నమ్మి, నియోజకవర్గ ప్రజలు మోసపోయారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పార్టీలతో సంబంధం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి పథకాలు అందుతాయని అన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు తెలంగాణలో గెలిచేది కూడా కాంగ్రెస్ పార్టీయేనని ధీమా వ్యక్తం చేశారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలోనే ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారని గుర్తు చేశారు. ప్రజలంతా ఎన్నికల్లో తనకు అండగా ఉండి గెలిపించాలని, ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు షాబాద్ దర్శన్, పిఎసిఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, అధ్యక్షుడు మణయ్య, ఉప సర్పంచ్ చిరాకు రాజేష్ గౌడ్ ఉమర్, కేబుల్ రాజు, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

5
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వికారాబాద్
సోమవారం | నవంబర్ 06 2023 | www.navatelangana.com

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ- కుల్కచర్ల
కుల్కచర్ల మండలం దాస్య నాయక్ తండాలో ఆదివారం సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు,బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు సారా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి పరిగి నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాలంటే మరో మారు సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు కావాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మీ సమస్యల్ని పరిష్కరించే బాధ్యత నాది

- సెంట్రింగ్ కార్మిక సంఘం సమావేశంలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



నవతెలంగాణ.-తాండూరు
ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం తాండూరు పట్టణంలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో సెంట్రింగ్ కార్మికులతో నిర్వహించిన ప్రజాదీవెన సమావేశంలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెంట్రింగ్ కార్మిక సంఘం సభ్యులు వారి సమస్యల్ని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. సెంట్రింగ్ కార్మికులంతా సంపూర్ణ మద్దతు తెలపాలన్నారు. ప్రజా దీవెనలతో ఈ ఎన్నికల్లో బంపర్ మెజారిటీతో గెలిచి తాండూరులో గులాబీ జెండా ఎగరేస్తా అని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు సెంట్రింగ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు

- పరిగి ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి



నవతెలంగాణ-పరిగి
కాంగ్రెస్ ను నమ్మి మోసపోవద్దు అని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. ఆదివారం పరిగి పట్టణ కేంద్రంలోని 3వ,4వ వార్డులో ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని అన్నారు. నేడు సంక్షేమ పథకాలు ప్రజాధరణ పొందుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ఆచరణకు సాధ్యం కానీ ఆరు గారెంటీ పథకాలు ఇస్తున్నాయి అని విమర్శించారు. కాంగ్రెస్ పెట్టిన పథకాలు ఎన్నికల కోసమే తప్ప, ఆచరణకు సాధ్యం కావని అన్నారు. మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, బీఆర్ఎస్ నాయకులుశ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మీర్ మహమోద్ అలీ, అన్వర్ సెట్, గౌస్ పాషా , బషీర్, శ్రీశైలం, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలు అమలు





- మాజీ మంత్రి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్

నవతెలంగాణకోట్‌పల్లి
కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 6 గ్యారెంటీలు అమలు చేస్తామని మాజీ మంత్రి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని బార్వాద్‌లో శనివారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని వచ్చాక 6 గ్యారంటీలను చేస్తామన్నారు. రెండుసార్లు ఓడిపోయిన తనను ఈ సారీ అవకాశం ఇస్తే వికారాబాద్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకున్నానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధ్యక్షుడు అయుబ్ అన్సారి, టీపీసీసీ మైనారిటీ జనరల్ సెక్రెటరీ వాయిద్ మీయ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింగ్ నాయక్, ఎంపీటీసీ నర్సింహారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు నర్సింలు, ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, ఎన్ఎస్‌యు ఐ నర్సింహారెడ్డి, నాయకులు రాములు నాయక్, రమేష్ నాయక్ ,రాచిరెడ్డి, రాంచందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నరేందర్ రెడ్డి, జగన్నాథ్ రెడ్డి,రత్నయ్య గౌడ్, మల్లేశం, వివిధ గ్రామాల నాయకులున్నారు.

కారు జోరు..కాంగ్రెస్‌కు బేజారు..





- ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి
- ఆరుట్ల నుండి బీఅర్ఎస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ-మంచాల
అభివృద్ధి పనులను చూసే వివిధ పార్టీల నుంచి బీఅర్ఎస్‌కు చేరుతున్నారని ఇబ్రాహీంపట్నం ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఆరుట్ల నుండి బీఆర్ఎస్ మండలాధ్యక్షులు చీరాల రమేష్ అధ్వర్యంలో ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన వారు బీఅర్ఎస్‌లో చేరారు. ఆయన మాట్లాడుతూ..15 ఏండ్లుగా ఇబ్రహీంపట్నంలో అనేక అభివృద్ధి పనుల చేయడం, నూతన పరి శ్రమలు ఏర్పాటు చేయడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికీ అందేలా చేశామన్నారు. ఆదివారం ఆరుట్ల గ్రామ వెంకటేశ్వర కాలనీ, సుందరయ్య కాలనీ, మార్కెట్ కాలనీ నుండి మాడుగుల కృష్ణ, కాటి బీరప్ప, సిద్ధ గొని రమేష్, ఎండీ శాకేర్, ముద్దం శ్రీనివాస్ గౌడ్‌లు తన అనుచరులతో బీఅర్ ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, బీఅర్ ఎస్ ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు పున్నము రాము, బైకని మహేందర్ యాదవ్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ మొద్దు సికిందర్ రెడ్డి, నాయకులు కందాల శ్రీశైలం, మార్కెట్ కమిటీ డైరక్టర్ మహమ్మద్ జానీ పాషా, నాయకులు నూతన గంటి శేఖర్, చిందం రఘుపతి, చిందము జంగయ్య, లాల గారి జంగయ్య,పాల మోనీ శ్రీకాంత్ ,నీళ్ళ శివ, నూకం కేశవ్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లోకి



నవతెలంగాణ -ధారుర్
మండల పరిధిలోని గురుదొడ్లలో కాంగ్రెస్ బీజేపీ నాయకులు మండల పార్టీ నాయకులు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ప్రభుత్వ చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని చూపి పార్టీలో చేరుతున్నట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాజు నాయక్ మాజీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి పిసిఎం సర్పంచ్ సునీత నాయక్ శంకర్ శేఖర్, నరేష్, వెంకటయ్య, అంజయ్య, నర్సింహులు, బాలరాజు, కృష్ణ, హనుమంతు, శివకుమార్, సాయన్న, శాంతప్ప, ఈ కార్యక్రమంలో మండల నాయకులు స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, పార్టీ అధ్యక్షులు డైరెక్టర్, గ్రామ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ భారీ గెలుపు ఖాయం



- బీఆర్ఎస్ నర్కూడ గ్రామ కమిటీ అధ్యక్షులు నీరటి శేఖర్ ముదిరాజ్

నవతెలంగాణ-శంషాబాద్
రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి టీ ప్రకాష్ గౌడ్ నాలుగోసారి భారీ విజయం సాధిస్తారని శంషాబాద్ మండల పరిధిలోని బీఆర్ఎస్ నర్కూడ గ్రామ కమిటీ అధ్యక్షులు నీరటి శేఖర్ ముదిరాజ్ అన్నారు ఎమ్మెల్యే గెలుపు కోసం ఆదివారం గ్రామంలో ప్రచార రథంతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాజేంద్ర నగర్ నియోజకవర్గంలో హ్యాట్రిక్ ఎమ్మెల్యే నాలుగోసారి లక్ష ఓట్ల మెజారిటీతో గెలవడం ఖాయమన్నారు ప్రతిపక్ష పార్టీలకు డిపా జిట్లు కూడా రావని తెలిపారు ప్రజలం దరూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల వల్ల విజయం సాధ్యమన్నారు. నిరంతరం ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యలే జెండాగా పనిచేస్తూ ప్రజలందరి అభివద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే ప్రజలకు అందుబాటులో ఉంటున్నారన్నారు. ప్రజల అభివృద్ధి కోరుకునే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు లింగం భిక్షపతి, కే. రక్షిత్ గౌడ్, పి. శ్రీనివాస్ గౌడ్, బి. ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ఆనంద్‌ను గెలిపించండి అభివృద్ధి చేసుకుందాం : ఎంపీటీసీ



నవతెలంగాణ-కోట్ పల్లి
ఆనంద్‌ను గెలిపించండి అభివృద్ధి చేసుకుందామని జిన్నారం ఎంపీటీసీ బందయ్య అన్నారు. మండల పరిధిలోని జిన్నారంలో వికారాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఆనందును మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసుకోవచ్చున్నారు. కార్యక్రమంలో వీరేశం, శ్రీను, మైబల్లి, నర్సింలు, పురుషోత్తం, శీలార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మహేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సేరి రాంరెడ్డి



నవతెలంగాణ- కుల్కచర్ల

పరిగి నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని కుల్కచర్ల మండల బీఆర్ఎస్ అధ్యక్షులు సేరి రాంరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా చేరాలంటే మరోసారి రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని, ఎమ్మెల్యే మహేష్ రెడ్డి రెండోసారీ విజయం సాధించాలన్నారు. ఎమ్మెల్యే ప్రజలతో మమేకమై ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గానికి దళిత బంధు రైతుబంధు రైతు బీమా, ఆసరా పెన్షన్లు, సీఎం రిలీఫ్ ఫండ్ వంటి పథకాలను ప్రజలకు అందించినట్టు తెలిపారు.

బీఆర్ఎస్‌లోకి బండమీదిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గంలోని యాలాల మండలం బండమీదిపల్లికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు నరేష్ ఆధ్వర్యంలో రోహిత్ రెడ్డి సమక్షంలో యువత కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు బీఆర్ఎస్‌లో ఆదివారం చేరారు. వారు మాట్లాడుతూ..మరోసారి తాండూరు ముద్దుబిడ్డను గెలిపించడానికి తమ వంతు సహాయ సహకారాలు అందించి మెజార్టీతో గెలి పిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో బండమీదిపల్లి గ్రామ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్‌దే హైట్రిక్ విజయం



- ఆరెకపూడి గాంధీ

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్‌దే హైట్రిక్ విజయమని శేరిలింగంపల్లిలో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తామని ఆరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మై హెూమ్ మంగళ అపార్ట్‌మెంట్స్ వాసులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. మై హెూమ్ మంగళ అపార్ట్‌మెంట్ వాసులు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తమ పూర్తి స్థాయి మద్దతు గాంధికే ఉంటుందని వారని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు తదితరులు పాల్గొన్నారు.



మండల కేంద్రంలో ఆదివారం ఇంటింటి ప్రచారంలో భాగంగా మండల కాంగ్రెస్ నాయకులు నిర్వహిస్తున్నారు. నవతెలంగాణ-మర్పల్లి

కాంగ్రెస్ వస్తేనే పేదలకు న్యాయం



- పేదలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలి
- డీసీసీ ఉపాధ్యక్షుడు బోలుసని భీంరెడ్డి

నవతెలంగాణ-కుల్కచర్ల

పేద ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని డీసీసీ ఉపాధ్యక్షుడు బోలుసని భీంరెడ్డి, మండలాధ్యక్షుడు ఆంజనేయులు ముదిరాజ్, బ్లాక్ బీ అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, జిల్లా నాయకులు కుమ్మరిస్వామి అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండలం బండవెల్కిచర్లలో ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ 6 గ్యారెంటీ పథకాలను వివరించారు. వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ అధికారంలో వస్తే పేదలకు న్యాయం జరుగుతుందని అన్ని వర్గాలకూ మేలు జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్‌కు ఓటు వేసి రామ్మోహన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



కాంగ్రెస్‌లో పలువురు చేరిక...

కుల్కచర్ల మండల కేంద్రానికి చెందిన పలువురు యువకులు మండల నాయకులు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ అభ్యర్థి రామ్మోహన్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆంజిలయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్, కనకం మొగులయ్య, అంతారం సర్పంచ్ కృష్ణ, జలీల్, ఘనపూర్ మాజీ సర్పంచ్ శ్రీను, లేగల శీను, బాలకృష్ణ భాను తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ కథనానికి స్పందన

- మేడిపల్లి కాదు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో అలర్ట్
- ఇది పునారావృత్తంకాకూడదు అంటున్న గ్రామస్తుల
- డంపింగ్ యార్డు మాత్రమే ఉపయోగించాలని ఆర్డర్ వేసిన అధికారులు
- నవతెలంగాణ కృతజ్ఞతలు తెలుపుతున్నా గ్రామస్తులు



నవతెలంగాణ-మొయినాబాద్

మండలంలోని మేడిపల్లి గ్రామంలో కొంత కాలంగా గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామంలోని చెత్త వ్యర్థాలను ప్రతిరోజూ సేకరించి డంపింగ్ యార్డులో పోయకుండా రోడ్డు పక్కన పోస్తున్నారు. దాంతో కూరుకుపోయిన చెత్త, వ్యర్థాలతో ఆ సమీపంలో పూర్తిగా దుర్గంధం వేదజల్లుతూ సిబ్బంది ఆ చెత్తాను కాల్చేయడానికి నిప్పు అంటించడంతో రోజంతా పొగ రాజుతూ వచ్చే పోయే వారికి తీవ్ర అసౌకర్యం కలగడంతో పాటు తినుబండారాలు, వ్యర్థాలకు అలవాటు పడిన గ్రామంలోని కుక్కలు గుంపులు గుంపులుగా ఏర్పడి స్వైరా విహారం చేస్తూ వాహన దారులను తరుముతు వచ్చి పోయే వారిపై దాడులు చేస్తున్నాయని, గ్రామస్తులు పలుమార్లు గ్రామ పంచాయతీ పాలకవర్గానికి, పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేసిన వారి నుండి స్పందన రాకపోవడంతో విసిగిపోయిన గ్రామస్తులు నవతెలంగాణ ప్రతినిధిని ఆశ్రయించడంతో శుక్రవారం నవతెలంగాణ పత్రికలో డంపింగ్ యార్డు వద్దు... రోడ్డు పక్కన ముద్దు కథనానికి స్పందించినా మండల ఎంపీఓ వెంకటేశ్వర రెడ్డి ఎంపీడీఓ సంధ్యా వెంటనే డోజర్, ట్రాక్టర్‌ల సహాయంతో ఎంతో కాలంగా కూరుకుపోయి దుర్గంధం వేదజల్లుతున్న చెత్తను గ్రామ పంచాయతీ కార్యదర్శి మురళి దగ్గరుండి ఆ ప్రదేశాన్ని శుభ్రపరిచేలా చేశారని తెలిపారు.అందుకు స్పందించిన గ్రామస్తులు నవ తెలంగాణ పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు. ఇది తాత్కాలికంగా కాకుండా ఎప్పటికి ఇలాగే ఉండేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పాలక వర్గాన్ని కోరుతున్నారు. మండల ఎంపీఓ వెంకటేశ్వర్ రెడ్డి స్పందిస్తూ మేడిపల్లి గ్రామమే కాదు మండలంలోని అన్ని గ్రామా పంచాయతీలను ఇలాంటి సమస్య తలెత్తకుండా డంపింగ్ యార్డు ఉపయోగించాలని అలర్ట్ జారీ చేసినట్లు తెలిపారు.

కాబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



- నేడు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నామినేషన్ దాఖలు
- మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి

నవతెలంగాణ- కొడంగల్

రాష్ట్రానికి కాబోయే సీఎం రేవంత్ రెడ్డి అని కాంగ్రెస్ జాతీయ నాయకత్వం తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రేవంత్‌రెడ్డిని సీఎం చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు వినికిడి అని మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి తెలిపారు. కొడంగల్‌లోని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నివాసంలో టీపీసీసీ ప్రతినిధి ఎండీ యూసుఫ్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ సోమవారం ఉదయం 11 గంటలకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి కొడంగల్‌లో శాసనసభ కాంగ్రెస్ అభ్యర్థిగా నామి నేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. ఆనవాయితీగా రేవంత్ రెడ్డి తన స్వగ్రామంలో దేవాల యం లో పూజలు నిర్వ హించి కొడం గల్‌కు చేరు కుం టారని, కొ డంగల్‌లో తన నివాసంలో కార్య కర్త లను ఉద్దేశించి మా ట్లాడిన అనం తరం నామినేషన్ దాఖలు చేస్తా రన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ కాం గ్రెస్ పార్టీ పరిశీలకులు సల్వరాజ్, జాతీయ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ నాయకులు విజయరాజులు మాట్లాడుతూ లౌకిక ప్రజాస్వామ్య విధానాలు అమలు పరచాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు, తెలంగాణ లో ముక్తకంఠంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాబోతుందని చెప్తున్నారన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగిందన్నారు. సమ స్యలన్నీ పరిష్కా రం కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణం రాజు, సర్పంచ్ బాల్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఏనుగుల భాస్కర్, కౌన్సిలర్ శంకర్ నాయక్, కొడంగల్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము, పట్టణ కార్యదర్శి రా ము, ఎస్ఎం. గౌసన్, ఆసిఫ్ ఖాన్, ఎస్టీ సెల్ నాయ కులు తార్య నాయక్, పాల్గొన్నారు.

మైనార్టీల మద్దతు 'పైలట్' కే



- మజీద్. దర్గాలకు అధిక నిధులు
- మైనార్టీ మండల అధ్యక్షులు హసన్ పటేల్

నవతెలంగాణ-తాండూర్ రూరల్

మైనారిటీల సంపూర్ణ మద్దతు ఎమ్మెల్యే రోహిత్ రెడికి ఇచ్చి భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం అని సంగెంకలాన్ గ్రామానికి చెందిన పలువురు మైనారిటీలు రోహిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గతంలో ఎన్నడూ లేని విధంగా. మజీద్లకు, దర్గాలకు పెద్ద ఎత్తున నిధులు ఇచ్చిన ఘనత ఆయనదే అన్నారు. కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ ఉపాధ్యక్షడు ఎం.డి.శంషోద్దిన్ సీనియర్ నాయకులు గొపన్‌పల్లి షేబ్బీర్ ఆహేమద్, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు న్యాయం





- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి
- ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో రోడ్ షో
- కాంగ్రెస్‌లోకి ఆదిభట్ల బీఆర్ఎస్ మున్సిపల్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు న్యాయం జరుగుతుదని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో రోడ్ షో నిర్వహించారు. సాయంత్రం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని బొంగులూరులో పర్యటించారు. బీఆర్ఎస్ మున్సిపల్ కార్యదర్శి పైల్ల శ్రీనివాస్‌రెడ్డితో పాటు మర్రి కృష్ణా రెడ్డి, రామారావు, ప్రదీప్ రెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం అభివృద్ధి దూరంలో ఉందన్నారు. డ్రయినేజీ వ్యవస్థ లేదని చెప్పారు. రోడ్లు సరిగ్గా లేవన్నారు. 15 సంవత్సరాల్లో ఒక్క ఇంటిని కూడా మంజూరు చేయించలేని పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఇండ్ల స్థానాలు లేక ప్రభుత్వ ఇండ్లు రాక పేదలు అద్దె ఇళ్లలో మగ్గుతున్నారని ఆందోళన వెలిబుచ్చారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు సముచిత స్థానం లభిస్తుందని చెప్పారు. పింఛన్లు రావడం లేదని ఆందోళన వెలిబుచ్చారు. రేషన్ కార్డులు ఒకటి కూడా మంజూరు చేసిన పాపాన పోలేదన్నారు. గ్యాస్ ధర ఆకాశాన్ని అందుతున్నయన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఇండ్లు, ఇళ్లస్థలాలు, పింఛన్లు, రేషన్ కార్డులను అందజేస్తామని చెప్పారు. ప్రతి ఇంట్లో ఉన్న మహిళను మహాలక్ష్మి అందజేస్తామని తెలియజేశారు. పేద ప్రజలకు గ్యాస్ సిలిండర్ రూ.500కే అందజేస్తామని తెలిపారు. మున్సిపాలిటీలోని ఇల్లు లేని ప్రతి నిరుపేదలకు రూ.5 లక్షలు అందజేస్తామని తెలిపారు. ప్రతి ఇంటికి 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ ఇస్తామన్నారు. అమరవీరుల కుటుంబాలను ఆదుకుంటామన్నారు. చేయూత కింద పింఛన్ ను రూ .4000 అందిస్తామని అన్నారు. అందరికీ రేషన్ కార్డులు అందిస్తామని, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఆస్పత్రి చికిత్స అయ్యే ఖర్చు పది లక్షల రూపాయలు అందజేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం, ఆదిభట్ల మున్సిపల్ చైర్ పర్సన్ లు స్రవంతి, ఆర్థిక, జడ్పీటీసీ భూపతిగల్ల మహిపాల్, ఈసీ శేఖర్ గౌడ్, కన్సిలర్లు కుంట్ల మౌనిక ఉదయ్ పాల్ రెడ్డి, మర్రి అర్చన రాంరెడ్డి, చిలుక మధు సూదన్ రెడ్డి తదితరులు ఉన్నారు.



బండ్లగూడలో కాంగ్రెస్ ప్రచారం ప్రారంభం

నవతెలంగాణ-గండిపేట్

రాజేంద్రనగర్ గడ్డపై కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని అభ్యర్థి కస్తూరి నరేందర్ అన్నారు. ఆదివారం బండ్లగూడ మున్సిపాలిటీలోని అరెమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజాలు నిర్వహించి, ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున్న ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కాంగ్రెస్ నాయకులు పూలపల్లి కృష్ణారెడ్డి, ఎ బ్లాక్ అధ్యక్షులు నవీణ్‌కుమార్, నాయకులు కొరివి గణేస్, శ్రీనివాస్, బోగాల శ్రీనివాస్ పొగాకు పీఎస్ కుమార్, తలారి ప్రేంకుమార్, శ్రీకాంత్‌రెడ్డి, ఇంద్రారెడ్డి, టింకురెడ్డి, శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కిషన్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలి

- బీఆర్ఎస్ నాయకుడు ఓ.యాదయ్య గౌడ్
- నల్లవెల్లిలో జోరుగా ప్రచారం

నవతెలంగాణ-యాచారం



ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి నాలుగోసారి గెలుపునకు కార్యకర్తలు, నాయకులు కలిసి పని చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఓ. యాదయ్య గౌడ్ సూచించారు. ఆదివారం యాచారం మండల పరిధిలోని నల్లవెల్లిలో జోరుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటేసి కిషన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి పేద కుటుంబానికి కోసం ఎమ్మెల్యే ఎంతో కృషి చేశారని చెప్పారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా కిషన్‌రెడ్డి పని చేశారని వివరించారు. ఆయన కృషితో ఎంతోమంది వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఆసరా పింఛన్లు అందుతున్నాయని ఆయన పేర్కొన్నారు. నాలుగో సారి ఎమ్మెల్యేగా కిషన్‌రెడ్డిని అధికంగా ఓట్లు వేసి గెలిపించాలని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో నల్లవెల్లి మాజీ సర్పంచ్ జిల్లా శోభ రాములు, నాయకులు పాలకూర్ల లక్ష్మీపతి గౌడ్, కాసాని రవి, తదితరులు పాల్గొన్నారు.



మా మద్దతు ప్రకాష్ గౌడ్‌కే

- కౌన్సిలర్ సమక్షంలో క్రైస్తవులు

నవతెలంగాణ-గండిపేట్

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మా మద్దతు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కే ఉంటుందని నార్సింగి క్రైస్తవ సోదరులు అన్నారు. ఆదివారం నార్సింగిలోని చర్చి వద్ద క్రైస్తవులు ఆరోవ కౌన్సిలర్ పత్తి శ్రీకాంత్‌రావ్ ఆధ్వర్యంలో తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రకాష్‌గౌడ్‌ను గెలిపించుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో దయానంద్, స్వరూప్, క్రైస్తవులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రావులపల్లి ఘనంగా బోనాలు

నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్ల మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో బోనాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఆయా కాలనీలో బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం ప్రతి ఇంటి నుంచి బోనాల ఊరేగింపు ప్రారంభమైంది. శివసత్తుల పూనకాలు పోతురాజుల విన్యాసాలు యువకులు కేరింతలతో ఘనంగా బోనాల ఊరేగింపు జరిగింది. మహిళా భక్తులు బోనాలతో ఆలయానికి ఊరేగింపుగా చేరుకున్నారు. ఊరూవాడా చల్లగా ఉండాలని వర్షాలు కురిపించి ప్రజలను పశు పక్షాలను సుఖసంతోషాలతో ఉండేవిధంగా చూడు తల్లీ అంటూ ప్రార్థిస్తూ తల్లికి బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో రావులపల్లి గ్రామ సర్పంచ్ కేసారం శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచులు రాంచంద్రయ్య, హనుమంత్ రెడ్డి, వార్డు సభ్యులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీకి కడెంపల్లి రాజీనామా

- టికెట్లను అమ్ముకున్న వ్యక్తి రేవంత్‌రెడ్డి
- రేవంత్ రాకతో నిజమైన కార్యకర్తలందరికీ అన్ని అవమానాలే
- రేవంత్ వ్యవహార శైలి నచ్చకే రాజీనామా
- ఆయనతో పాటు పలువురు కౌన్సిలర్లు రాజీనామా
- టీపీసీసీ సభ్యులు కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్



నవతెలంగాణ-కొత్తూరు

టీపీసీసీ సభ్యులు కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్ కాంగ్రెస్ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన కొత్తూరులోని తన నివాసంలో అనుచరులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్రంలో రేవంత్ వ్యవహరిస్తున్న తీరు, ఒంటెద్దు పోకడలకు వ్యతిరేకంగానే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు తెలిపారు. 32 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేశానని అన్నారు. ఆస్తులు అమ్ముకొని పార్టీ బలోపేతానికి కృషి చేశామని తెలిపారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి డబ్బులకు టికెట్లు అమ్ముకున్నారని ఆరోపించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఏడు అసెంబ్లీ స్థానాలలో మొదటి నుంచి కాంగ్రెస్‌లో ఉన్న వారికి కాకుండా బీఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన వారికి టికెట్లు కేటాయించారని వాపోయారు. పార్టీ నుంచి వెళ్లి వ్యాపారాలు చేసి ఆస్తులు సంపాధించుకొని తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారని అన్నారు. మాజీ పిసిసి సభ్యులు పొన్నాల లక్ష్మయ్య పట్ల రేవంత్ రెడ్డి వ్యవహరించిన తీరు హేయమైనదని తెలిపారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రావడంతో నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం జరిగిందని అన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన ఆసరా పథకం వృద్ధులకు ఎంతో భరోసా ఇచ్చిందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలను ఎలా అమలు చేస్తుందని అంటున్న రేవంత్ రెడ్డి ముందు కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా అమలు చేస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. 2004లో కొత్తూరు సర్పంచ్‌గా గెలుపొందిన సమయంలోనే కొత్తూరుకు మెట్రో వాటర్ తీసుకువచ్చానని తెలిపారు. 2009, 2014, 2018 ఎన్నికల్లో సైతం షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించానని చివరి సమయంలో గాడ్ ఫాదర్ లేక పోవడంతో తప్పిపోయిందని పేర్కొన్నారు. మీడియా సమావేశంలో కౌన్సిలర్లు మాదారం నరసింహ గౌడ్, పీర్లగూడెం మాధవి గోపాల్ గౌడ్, జండాగూడం అనిత శ్రీనివాస్ గౌడ్, సోమ్లా నాయక్, మోర జనార్దన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు మీరాజ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ మాజీ కోఆర్డినేటర్ సద్దాం, మాదారం కష్ణ గౌడ్, యాసిన్, లతీఫ్, రవీందర్, పరశురాం తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ గూటికి కాంగ్రెస్ నేతలు

- కొత్తూరు నుంచి భారీ బైక్ ర్యాలీ

నవతెలంగాణ-కొత్తూరు

కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ నాగర్ కుంట నవీన్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్ ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. షాద్‌నగర్‌లో జరిగిన కేటీఆర్ కార్నర్ మీటింగ్‌లో వారు తమ అనుచరులతో కలిసి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ కండువా వేసుకున్నారు. అంతకుముందు వారు స్థానిక కొత్తూరు చౌరస్తాలోని పూలే విగ్రహానికి పూలమాలవేసి షాద్‌నగర్ వరకు భారీ బైక్ ర్యాలీతో బయలుదేరి వెళ్లారు. పార్టీలో చేరిన వారిలో కౌన్సిలర్లు మాదారం నరసింహ గౌడ్, పీర్లగూడెం మాధవి గోపాల్‌గౌడ్, జండాగూడెం అనిత శ్రీనివాస్‌గౌడ్, సోమ్లా నాయక్, ఎంపీటీసీలు జగన్మోహన్ రెడ్డి, జంగగాళ్ల కృష్ణయ్య మైనార్టీ నాయకులు సద్దాంతో పాటు యూత్ కాంగ్రెస్‌కు చెందిన పలువురు నాయకులు ఉన్నారు.



రాజేంద్రనగర్ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం



- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

నవతెలంగాణ-రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ గెలవాల్సిన అవసరం ఉందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. ఆదివారం శివరాంపల్లిలోని కీర్తి అపార్ట్ మెంట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అపార్ట్‌మెంట్ వాసులు ఎమ్మెల్యేకు పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాజేంద్రనగర్ నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతీ ఇంటికి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో అమలయ్యాయని అన్నారు కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మోసపూరిత మాటలు నమ్మవద్దని అన్నారు. కేవలం ఎన్నికల సమయంలో కనిపించే కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. రాజకీయాల్లోకి సేవ చేయడానికి వచ్చానని ప్రజాసేవకే తన జీవితం అంకితం అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అర్చన, పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకులు పడమటి శ్రీధర్‌రెడ్డి, శంకర్, జయప్రకాష్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడా, పద్మశాలి పురం, బాబుల్ రెడ్డి నగర్ ప్రాంతానికి చెందిన 300 మంది యువకులు ఎమ్మె ల్యే ప్రకాష్‌గౌడ్ సమక్షం లో బీజేపీ నుంచి బీఆర్ఎస్ లోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ కంచుకోట అన్నారు. ఇక్కడ ఇతర పార్టీలకు స్థానం లేదన్నారు. ఈ కార్యక్ర మంలో వెంకటేష్, కాశిగారి యాదగిరి, ప్రేమ్‌గౌడ్, రాఘవేందర్, ఎల్లప్ప, నరేందర్ పాల్గొన్నారు.

తిరిగి బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-శంషాబాద్



మండల పరిధిలోని ఎర్రకుంట గ్రామానికి చెందిన కొంతమంది బీఆర్ఎస్ కార్యకర్తలు శనివారం బీజేపీలో చేరారు. వారంతా ఆదివారం తిరిగి కొంతమంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షులు కే చంద్రారెడ్డి మాట్లాడుతూ ఏదేమైనా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో నాలుగోసారి బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. లక్ష మెజారిటీతో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ గెలవబోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నీరటీ రాజు, భూర్కుంట సతీష్, బొమ్మ దవణాకర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, సత్యానందంపాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే యువతకు రాజకీయ భవిష్యత్తు

- చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-చేవెళ్ల



బీఆర్ఎస్‌తోనే యువతకు రాజకీయ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్ల మండలంలోని ఇబ్రహీంపల్లి, దామరగిద్ద, అలురు, న్యాలట, బస్తేపూర్, కుమ్మెర, కమ్మెట, పామెన, ఉరెళ్ళ, ఖానాపూర్, నారాయణ దాస్‌గూడ, గ్రామాల కార్యకర్తలు.. బీజేపీ, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. సుమారు 200 మంది కార్యకర్తలు పార్టీ చేరగా.. వీరికికండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులు అయి పార్టీలో చేరుతున్నారని అన్నారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం, గౌరవం కల్పిస్తామని అన్నారు. వారు పార్టీ విజయానికి కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా చేవెళ్ల నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చేద్దాం ని అన్నారు. తనను మళ్లీ గెలిపించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, వైస్ చైర్మన్ కర్నె శివప్రసాద్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు శేరి శివారెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ మిట్ట రంగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బ్యాగరి నర్సింలు, ఆయా గ్రామాల సర్పంచులు భీమయ్య, భీం రెడ్డి, మల్లారెడ్డి, ఎంపీటీసీలు రవీందర్, సత్యనారాయణ చారి, మాజీ ఎంపీపీ బాల్ రాజు, రామన్న గూడ గ్రామ సర్పంచ్ నడిమొల్ల లావణ్య శంకర్, మల్లారెడ్డి గూడ గ్రామ సర్పంచ్ మోహన్ రెడ్డి, దామరిగిద్ద గ్రామ సర్పంచ్ వెంకటేశం గుప్తా, మైనార్టీ జిల్లా నాయకులు అలీ, అల్లవాడ గ్రామ వార్డు సభ్యులు నరేందర్ రెడ్డి, డైరెక్టర్లు కృష్ణ, మాజీ డైరెక్టర్ ఘనీ, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, రాజిరెడ్డి, దర్శన్, నాగార్జునరెడ్డి, మాణిక్య రెడ్డి పాల్గొన్నారు.



వర్షాభావంతో సతమతం





- సాగునీటికి పోరాటం
- నియోజకవర్గం ప్రజల ముందున్న కర్తవ్యం
- వరుణుడిపై ఆశలు వదులకున్న అన్నదాత
- 'కృష్ణమ్మ'ను తేవాల్సిందే.. చెరువులు నింపాల్సిందే..
- సీపీఐ(ఎం) ఆదరించండి.. సాగునీటిని సాధిద్దాం
- ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య

'ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో వ్యవసాయరంగం నీరులేక దివాళ తీసింది. వరుణుడి పైనే సాగు ఆధారపడింది. వరుణుడి కోసమే ఎదురు చూసే పరిస్థితి కనిపిస్తుంది. అనునిత్యం ప్రకృతి వైపరీత్యాలు రైతాంగాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. అందుకు ప్రభుత్వ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కన్పిస్తోంది. ఫలితంగా పచ్చని పంటలతో కళకళలాడాల్సిన పంట భూములు బీడువారుతున్నాయి. గతేడాది విస్తారంగా వర్షాలు కురిసినా.. చెరువులు, కుంటల్లో నీరు చేరినా.. ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితుల కారణంగా చెరువులు, కుంటలు కళతప్పాయి. వీటినే నమ్ముకున్న అన్నదాత బతుకు దుర్భరమైంది. సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. ప్రత్యేక పైప్‌లైన్ ద్వారా చెరువులు, కుంటలను కృష్ణా జలాలతో నింపాలని చిన్ననీటి పారుదలశాఖ గత రెండేళ్ల క్రితం చేసిన ప్రతిపాదనలు ఏమైనట్లో అధికారులకే తెలియాలి. ఈ తరుణంలో సాగు నీటి కోసం పోరాటం నిర్వహించాల్సిన కర్తవ్యం నియోజకవర్గం ప్రజలపై ఉంది.' అని ఇబ్రహీంపట్నం సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్య అన్నారు. నియోజకవర్గ పరిస్థితులపై ఇతర విషయాలు ఆయన మాటల్లోనే తెలుసుకుందాం.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

నియోజకవర్గంలోని మంచాల, యాచారం, ఇబ్రహీంపట్నం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాల్లో మొత్తం 87 గ్రామ పంచాయతీలున్నాయి. వీటి పరిధిలో 550 చెరువులు, కుంటలు ఉన్నాయి. మంచాల మండలంలో 239 పంచాయతీరాజ్ చెరువులు, 5 ఇరిగేషన్ చెరువులు, ఇబ్రహీంపట్నంలో 88 పీఆర్, 8 ఇరిగేషన్, యాచా రంలో 109 పీఆర్, 6 ఇరిగేషన్, అబ్దులా పూర్‌లో 114పీఆర్ చెరువులున్నాయి. వీటి కింద సుమారు 15వేల ఎకరాల్లో వరి పంటలు సాగయ్యేది. ఇవ్వన్నీ వంద ఎకరాలకు పైబడిన చెరువులు. ఒక ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు కిందనే 1250 ఎకరాల ఆయకట్టుంది. బోడ కొండలోని కండ రాయుని చెరువు కింద 280 ఎకరాలు, పోల్కంపల్లిలోని నాగు లమ్మకుంట కింద 220 ఎక రాలు, ఎలిమి నేడులోని బండ కత్వ కింద 240 ఎకరాల ఆయక ట్టుంది. వర్షాలు విస్తారంగా కురిస్తే రెండు పంటలకు అను కూలం. ఈ చెరువుల కింద సాగు వల్ల పరి సర గ్రామాల ప్రజలకు నెల రోజుల పాటు వరి కోతలతో ఉపాధి లభిస్తుంది. ఈ సారి కురిసిన వర్షాలకు చెరువులు, కుంటల్లో కొద్దికొద్దిగా నీరు చేరింది. ఆ నీటితోనే నేడు కొద్దికొద్ది పంటలు సాగు చేశారు. అయినా రైతుకు పంట చేతికొచ్చే వరకు నీరు లేక ఎండుముఖం పట్టాయి. నియోజకవర్యగంలో ఎలాంటి సాగునీటి ప్రాజెక్టులు లేవు. వృధాగా పోతున్న నీటిని తెచ్చి చెరువులు, కుంటలను నింపాల్సిందేనని రైతులు వేడుకుంటున్నారు.

నాడు తాగునీరు.. నేడు సాగునీరు

పోరాటాల ద్వారానే వృధాగా పోతున్న కృష్ణా నీటిని ఇబ్రహీంపట్నం రప్పించుకోవచ్చని గత అనుభవాలు చెబుతున్నాయి. ఏండ్ల తరబడి ఫ్లోరైడ్ నీటితో బాధ పడుతున్నామని, దశల వారి ఆందోళనల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయినా పట్టించు కోలేదు. చివరకు వేలాది మందితో సీపీఐ(ఎం) 2005లో చలో అసెంబ్లీని నిర్వహించి, ఇబ్రహీంప ట్నం నియోజకవర్గానికి కృష్ణా తాగునీటిని అందించిం ది. ఇదే తరుణంలో సాగునీటిని పోరాటాల రూపంలో సాధించుకోవాల్సిన అవసరముంది. అందుకు ఏ రాజ కీయ పార్టీ ప్రత్యక్ష ఆందో ళనకు రూపకల్పన చేయ లేదు. నియోజకవర్గంలోని 550 చెరువులు, కుంట లను నింపడం ద్వారా చెరు వుల కిందున్న వేలాది ఎకరాల ఆయకట్టు భూములు సాగులోకి రావడమే కాకుండా బోరు బావుల్లో కూడా భూగర్భజలాలు పెరిగి వ్యవసాయ రంగా నికి అనుకూలంగా మారుతుంది. అందుకు సీపీ ఐ(ఎం) నాయకత్వం నియోజకవర్గంలో రావాల్సిన అవసరముంది. ప్రభుత్వంతో పోట్లాడి నిధులు తీసుకువచ్చే ఘనత సీపీఐ(ఎం) తోనే సాధ్యమవుతుంది.



సీపీఐ(ఎం)ను ఆదరించండి

నియోజకవర్గంలో వర్షాధార పంటలకే పరిమితమైంది. సాగునీటిని సాధించుకోవాల్సి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల-ప్రాణహిత అంటే, బీఆర్ఎస్ పాలమూరు-రంగారెడ్డి అంటుంది. మరో వైపు డిండీ ద్వారా నీళ్లను తెస్తామంటుంది. కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా తెస్తామంటుంది. ఏ ప్రాజెక్టు ద్వారా నీటిని తెస్తారో ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదు. సాగునీటి ప్రాజెక్టులు రాకుంటే వ్యవసాయరంగం ప్రశ్నార్థకమవుతుంది. సీపీఐ(ఎం) పోరాటం ఫలితంగానే నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు కృష్ణా తాగునీటిని సాధించుకున్నాం. సాగునీటి సాదనకు సీపీఐ(ఎం)ను ఆదరించి గెలిపించాలి. ప్రజల మద్దతుతోనే ఉద్యమాల ద్వారానే సాగునీటి సాధ్యమౌతుంది.

– పగడాల యాదయ్య , ఎమ్మెల్యే అభ్యర్థి

ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి మద్దతు తెలిపిన స్వర్ణకారులు



నవతెలంగాణ-తాండూరు

తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి జరగబోయే ఎన్నికల్లో విజయానికి తోడుగా ఉంటామని తాండూరు స్వర్ణ కారుల సంఘం సభ్యులు తీర్మానించారు. ఆదివారం గాంధీ చౌక్‌స్వర్ణ కారుల వీధిలో సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. తాండూరు అభివృద్ధికి ఎన్నడూ లేనివిధంగా రూ.1600 వందల కోట్లు తీసుకొచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుండడం అభినందనీయమన్నారు. తమ సమస్యలను తీర్చాలని వారు కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వీణా శ్రీనివాస్ చారి, సంఘం నాయకులు వినోద్ చారి, శ్రీనివాస్ చారి, బాలకృష్ణ, పర్మేష్ చారి, సురేందర్ చారి, డాక్టర్ జయప్రకాష్, చెంగోల్ శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల అభివృద్ధి,సంక్షేమానికి పెద్దపీట వేసే పార్టీలకే మద్దతు



- రాష్ట్ర అధ్యక్షులు శివ ముదిరాజ్

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ముదిరాజ్‌ల అభివృద్ధి సంక్షేమానికి పెద్ద పీట వేసిన రాజకీయ పార్టీలకే ముదిరాజుల మద్దతు ఉంటుందని ముదిరాజ్ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు శివ ముదిరాజ్ అన్నారు. ముదిరాజ్ చైతన్య వేదిక ఆధ్వర్యంలో తెలంగాణలో అత్యధిక జనాభా ఉన్న ముదిరాజ్ కులానికి రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు పెద్ద పీట వేయాలని, 60 లక్షలున్న ముదిరాజ్‌లను తెలంగాణలో ఉన్న అధికార, ప్రతిపక్ష పార్టీలు కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలుగా చూస్తున్నాయన్నారు. ఆదివారం హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో శివ ముదిరాజ్ మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో రాజకీయ పార్టీలకు కాకుండా ముదిరాజ్ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించుకోవాలని తెలంగాణలో ఉన్న యావత్ ముదిరాజ్ సమాజానికి పిలుపిచ్చారు. రాజకీయ పార్టీలు ముదిరాజ్ కులం మధ్య వైరం పెట్టి కులాన్ని విడగొట్టి ప్రయత్నం చేస్తారు. ముదిరాజ్ కులం, అభివృద్ధి సంక్షేమం కోసం పాటు పడే నాయకులనే ఎన్నుకోవాలని, తెలంగాణలో ఉన్న ఏ కుల సంఘం కూడా రాజకీయ పార్టీలకు మద్దతు కాకుండా అభ్యర్థులకు ఇవ్వాలని తెలిపారు. ముదిరాజ్ కులానికి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థులు లేని నియోజకవర్గంలో బీసీ కులానికి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలన్నారు. రానున్న ఎన్నికల్లో ముదిరాజ్‌ల న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరిచాలనిహైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ముదిరాజ్ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు శివ ముదిరాజ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ముదిరాజ్‌ల మేనిఫెస్టోను విడుదల చేశారు. పండుగ సాయన్న ముదిరాజ్, నెల్లి లక్ష్మి నారయణ ముదిరాజ్, పోలీస్ కిష్టన్న ముదిరాజ్ల జయంతులను, వర్ధంతులను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించి, ట్యాంక్ బండ్ పై విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ చైతన్య వేదిక రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కురుమూర్తి, బ్రమెంద్ర ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి ఉదయ్, రాష్ట్ర మహిళా నాయకురాలు ప్రేమలత ముదిరాజ్, రాష్ట్ర సెక్రటరీ నర్సింహా ముదిరాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేష్, వెంకటేష్ ,ఎన్. నరేష్ ముదిరాజ్, దుస్స వెంకటేష్ ముదిరాజ్, బి. స్వామి ముదిరాజ్, దుస్సా నవీన్ ముదిరాజ్, సి. హెచ్. సురేష్ ముదిరాజ్, బి. సుభాష్ ముదిరాజ్, ప్రదీప్ , మధు, భానుప్రసాడ్, సాయి కిరణ్, సైదులు, వెంకటేష్, మల్లేష్, అంజి, రాజు ముదిరాజ్ పాల్గొన్నారు. అంతే కాకుండా రాష్ట్ర, జిల్లా , మండల స్థాయి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గతమంతా ఇక్కడే.. భవిష్యత్తు అంతా ఇక్కడే



- ఎమ్మెల్యే కాలే యాదయ్య



నవతెలంగాణ-నవాబుపేట్

మండల పరిధిలోని కేశపల్లి తాండ, ఎక్ మామిడి, నాగిరెడ్డి పల్లి, కేశపల్లి, చిట్టిగిద్ద, గ్రామాలలో ఆదివారం చేవెళ్ల ఎమ్మెల్యే బీఆర్ ఎస్ అభ్యర్థి కాలే యాదయ్య ఇంటింటి ప్రచారాన్ని మండల నాయకులు కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నేను ఇక్కడే పుట్టాను.. ఇక్కడ పెరిగాను.. నా గతమంతా ఇక్కడే.. భవిష్యత్తు అంతా ఇక్కడే... నా జీవితం ప్రజాసేవకే అంకితమని తెలిపారు.మీ బిడ్డగా మరో సారి మీ ముందుకు వచ్చా ఆశీర్వదించండి అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కాలే భవాని జడ్పిటిసి కాలే జయమ్మ సీపీఎస్సీ చైర్మన్ పోలీస్ రామిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు కందాడ నాగిరెడ్డి, నాయకులు మల్లారెడ్డి, రంగారెడ్డి, ఆనంద్ రెడ్డి, దయాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మహమ్మద్ రఫీ, శ్రీలత సుధాకర్ రెడ్డి, పద్మ బలవంత రెడ్డి, రత్నం రామచంద్రయ్య పరమానందం దేవయ్య బక్కని నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

కాసాని జ్ఞానేశ్వర్‌ను కలిసిన బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు, ముదిరాజ్ సంఘం నాయకులు



- తాండూరుకు పైలెట్ రోహిత్ రెడ్డి ప్రచారానికి వస్తానన్న కాసానిజి

నవతెలంగాణ-తాండూరు

హైదరాబాదులోని కాసాని జ్ఞానేశ్వర్‌ను ఆదివారం రాజకుమార్ ఆధ్వర్యంలో బీసీ సంఘం ముదిరాజ్ యువజన సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కందుకూరి ఆహ్వానం మేరకు జరగబోయే అసెంబ్లీ ఎలక్షన్లో తాండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి గెలుపు కోసం తాండూరు కి తప్పకుండా వస్తానని కాసాని జ్ఞానేశ్వర్ తెలిపినట్లు కుల సంఘాల సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి సయ్యద్ షుకుర్, వికారాబాద్ జిల్లా బీసీ సంఘం నాయకులు గడ్డం వెంకటేష్, వికారాబాద్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు రమేష్ టైలర్, తాండూర్ ముదిరాజ్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి రాము ముదిరాజ్, సభ్యులు అంతారం సంతోష్, దుబాయ్ వెంకట్, రమేష్, రాజు, హరి, నవీన్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని బొంపల్లికి చెందిన కురువ రామయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకొన్న పరిగి ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్‌రెడ్డి, తన పార్టీ అనుచరులు ద్వారా బాధిత కుటుంబాన్ని పరామర్శించి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో బొంపల్లి ఎంపీటీసీ రాగాపురం రాములు, పవన్ యాదవ్, బొంపల్లి మాజీ ఎంపీటీసీ సంగయ్యయాదవ్, మోయిన్ పాషా, ఖలీల్ పాషా, షఫీ, ఫరీద్, షేర్ ఖాన్, గౌస్ భాయ్, ముక్తార్, లోకేష్ యాదవ్, ప్రవీణ్ యాదవ్, జంగయ్య, అనంతయ్య యాదవ్, లింగయ్య, వెంకటయ్య, బాసుపల్లి చిన్నయ్య, బిచ్చయ్య, సాలె యాదగిరి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి అండగా టీఆర్ఆర్



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని బొంపల్లికి చెందిన కుర్వ రామయ్య అకాలమరణం చెందారు. విషయాని తెలుసుకున్న డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తన అనుచరుల ద్వారా కార్యకర్తల చేత కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పెద్దలు అంతి రెడ్డి, గుడిసె రాము, చాకలి భాస్కర్, కలిమ్, హైమద్, బషీర్, అయినాపురం కృష్ణ, అప్పగల మహేష్, చెరుకుపల్లి శ్రీనివాస్, మడుగు నరసింహులు, సంద భీమయ్య, కోళ్ల పవన్, బ్యాగరి యాదయ్య, కురువ వెంకటయ్య, కురువ బిచ్చయ్య, నాలాపురం లక్ష్మయ్య, మల్లేష్, కోళ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మైలారంలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-ధారూరు

మండల పరిధిలోని మైలారంలో ఇంటింటి ప్రచారం నిర్వహించినట్లు దేవేందర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్‌కు అండగా ఉండాలని రాబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో ఈ నెల 30న బీఆర్ఎస్‌కు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్‌ను గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామంలో సీసీరోడ్డు అండర్ డ్రయినేజీ ఆయన చొరవలెనే గ్రామావృద్ధి నేర్చుకుందని మెతుకు ఆనందు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటయ్య, వార్డ్‌మెంబర్ శ్రీనివా సారామకృష్ణ, ప్రభాకర్ సి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆడపడుచు పెండ్లికి ఆర్థికసాయం

- బండ లేమూర్ సర్పంచ్ పాతు మంగ శ్రీనివాస్



నవతెలంగాణ-మంచాల

మండల పరిధిలోని బండ లెమూర్ అనుబంధ గ్రామమైన అజిన తండకు చెందిన జర్పుల ఖండియా సాజా దంపతుల కుమార్తె జర్పుల దేవి వివాహానికి తమ వంతుసాయంగా రూ.10 వేల ఆర్థిక సాయం ఆదివారం అందజేశామని సర్పంచ్ పాతు లోతు మంగశ్రీనివాస్ తెలిపారు. ఆమె మాట్లాడుతూ..కష్ట కాలంలో ఉన్న ప్రతీ ఆడ పడుచు పెండ్లికి తమ వంతుసాయంగా ఆర్థికసా యం చేస్తున్నామని, పెండ్లికు, చావులకు, బతులకు కార్యక్రమాలకు ఆర్థికసాయం అంద జేస్తున్నామని, రానున్న రోజుల్లోనూ గ్రామస్తులకు తమ వంతుసాయం అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు రవి, జనార్దన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాతి చంద్రయ్య, మల్లేష్, యాదయ్య, మురళీ కృష్ణ కిషన్ నాయక్ తదితరులున్నారు.

6 గ్యారంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో భారీ చేరికలు



- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కె.హన్మంతు,మండలాధ్యక్షులు కె. మహిపాల్ యాదవ్‌తో పాటు 200 మంది కాంగ్రెస్‌లోకి చేరిక

నవతెలంగాణ-యాలాల
జిల్లాలో బీజేపీకి ఆదివారం భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ శాఖ జిల్లా ఉపాధ్యక్షులు కోరుకుందె హన్మంతు, యాలాల మండల బీజేపీ అధ్యక్షులు కుర్వ మహిపాల్ యాదవ్‌తో పాటు సంగెం కుర్దు, జక్కేపల్లి, హాజీపూర్, కిష్టాపూర్, దేవనూర్ గ్రామాలకు చెందిన దాదాపు 200 మంది కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వారికి కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ సంపత్ కుమార్, ఆర్‌బిఎల్ కంపెనీ ఎండి బుయ్యని శ్రీనివాసరెడ్డి ఆ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ.. ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ, తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎ. రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ 6 గ్యారంటీ స్కీమ్‌లకు ఆకర్షితులై చేతి గుర్తు పార్టీలో చేరుతున్నారని అన్నారు. త్వరలో తాండూర్ నియోజకవర్గంలో ఇంతకంటే రెట్టింపులో భారీ చేరికలు ఉంటాయని తెలిపారు. కె.హన్మంతు, మైపాల్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి గెలిపే లక్ష్యంగా కృషి చేస్తామని చెప్పారు.

బీజేపీ నుండి బీఆర్ఎస్‌లోకి



నవతెలంగాణ- మొయినాబాద్
బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధిని చూసి బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లోకి చేరారని మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు జయవంత్ అన్నారు. ఆదివారం మండలంలోని ఎల్కాగూడాలో నిర్వహించిన పార్టీ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్‌లోకి బీజేపీ నాయకులు బీజేపీ గ్రావధ్యక్షుడు కుందే హరీష్, కోరే రామకృష్ణ ఏబీవీపీ సోషల్ మీడియా మండల్ ప్రెసిడెంట్, మోకిల రాజు, సురేష్, రామచంద్ర శ్రీకాంత్, అజయ్, గోపాల్, పవన్. కుమార్, పార్టీ కండువా కప్పుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆలూరి కుమార్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ డప్పు రాజు రాహుఫ్ సురేందర్ గౌడ్, రమేష్ డప్పు నరసింహ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

బీజేపీలో 100మంది చేరిక





నవతెలంగాణ-కుల్కచర్ల
మండల కేంద్రానికి చెందిన 100 మంది కార్యకర్తలు ఆదివారం బీజేపీ మండల అధ్యక్షుడు మహిపాల్ ముదిరాజ్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్ర లింగం ముదిరాజ్ ఆధ్వర్యంలో పరిగి బీజేపీ అభ్యర్థి మారుతి కిరణ్ బూనేటి సమక్షంలో పార్టీలో చేరారు. పలువురు మాట్లాడుతూ బీజేపీ గెలుపునకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కాటన్‌పల్లి అంజలయ్య, జిల్లా అధికార ప్రతినిధి బాలకృష్ణారెడ్డి, హరికృష్ణ, యువ మోర్చ మండలాధ్యక్షుడు గడుసు మహిపాల్, వార్డుసభ్యులు కాటన్‌పల్లి మహిపాల్, వెంకట్‌రాములు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

'రైతులను మోసం చేసే పార్టీ కాంగ్రెస్'

నవతెలంగాణ- బంట్వారం
రైతులను మోసం చేసే పార్టీ కాంగ్రెస్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నూర్లాపుర్, సుల్తాన్ పూర్, యాచారం, మాలసోమరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాలసోమారం మాజీ సర్పంచ్ ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో మర్పల్లీ వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ దుర్గం చెరువు మల్లేశం, పార్టీ మండల అధ్యక్షులు రాములు యాదవ్, పిఏసిఎస్ చైర్మన్ రాంచంద్రా రెడ్డి, వైస్ చైర్మన్ సుధాకర్ గౌడ్, రైతు బంధు మండల అద్యక్షులు ఖాజా పాషా, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆల్లపురం శ్రీనివాస్,సర్పంచ్ లు, ఎంపిటిసిలునాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్ భార్య సబితా ఆనంద్



నవతెలంగాణ-ధారూరు
రాష్ట్రానికి మూడవసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ భార్య సబితా ఆనంద్ అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు యాత్ర గౌడ్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా ధరూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి సబితా ఆనంద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు. ఎమ్మెల్యే ఆనంద్ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఆనందును ఆశీర్వదించాలని ప్రతి ఒక్కరిని వేడుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రమౌళి, ఎండి ఆఫీస్, ప్రమీల గౌడ్, అంకాలమ్మ, మాజీ వైస్ ఎంపీపీ సునీత, మాధవి, కవిత, వార్డు మెంబర్లు పీ మహేష్, కే మహేష్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-పరిగి
పరిగి టౌన్ 13వ వార్డ్‌లో బీజేవైఎం పరిగి అధ్యక్షులు కంకంటి ఆనంద్, బీజేపీ కార్యకర్తలు, పరిగి టౌన్ 4వ వార్డ్ న్యామత్ నగర్‌లో మీర్ మహమ్మద్ అధ్యక్షతన 25 మంది కాంగ్రెస్ నాయకులు, మహమ్మదాబాద్ మండలంలోని గాదిర్యాల్‌కి చెందిన కాంగ్రెస్ నాయకులు కొప్పుల మహేష్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యకర్తలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వెంకట్‌రాములు, నవీన్, అంజి, గణేష్, సురేష్, విష్ణు, శివ, రమేష్, అభిరామ్, శ్రీనివాస్,వెంకటయ్య, పులి. అనంతయ్య, ఇరివింటి. రాములు, గండిటి .బీములు, ఇరివింటి. బాలయ్య రుక్కమొల్ల.శేఖర్, రుక్కమొల్ల.బాలరాజ్ , ఇరివింటి .రమేష్ చంద్ర, కుంటెన్మక్కోళ్ల. రాములు, బద్దుల .గోపాల్, బోడ. చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలోకి పొద్దుటూరు నాయకులు



నవతెలంగాణ-శంకరపల్లి
బీజేపీలో పొద్దుటూరుకు చెందిన 200 మంది బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు బీజేపీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం సమక్షంలో ఆదివారం నాడు చేరారు. బీజేపీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ సంజీవరెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలు పట్నం మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ పొద్దుటూరు ప్రెసిడెంట్ పులకండ్ల రఘుపతి రెడ్డి, ఏనుగు యాద్ రెడ్డి, మేకల గోపాల్ రెడ్డి, సురకంటి మల్లారెడ్డి, సురకంటి నారాయణరెడ్డి, వినోద్ కుమార్, కృష్ణ కుమార్ గౌడ్, బూత్ అధ్యక్షులు మేకల బలవంత్ రెడ్డి, ఎంకేపల్లి సురేష్, మోటి యాదయ్య, ఏనుగు మహేందర్ రెడ్డి, ఎనికె పల్లి రాఘవేందర్, పొద్దుటూరు శివాజీ సేన నాయకులు నాగేష్, మహేందర్, బీఆర్ఎస్ కార్యకర్తలు 200 మంది బీజేపీలో జైన్ కావడం జరిగినది. కార్యక్రమం మాజీ ఎంపీపీ, శ్రీనివాస్ రెడ్డి, పిల్లిగుండ్ల ఐలయ్య నాయకులు తదితరులు ఉన్నారు.

అభివద్ధిని చూసే పార్టీలో చేరికలు



- చెన్న రెడ్డి గూడలో వివిధ పార్టీల వారు బీఆర్ఎస్‌లో చేరికలు
- బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కాట్రోత బహదూర్

నవతెలంగాణ-మంచాల
15 ఏండ్లుగా ఇబ్రాహీంపట్నం నియోజక వర్గంను ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి చేసిన అభివృద్ధి చూసే చెన్న రెడ్డి గూడ గ్రామం నుండి వివిధ పార్టీలకు చెందిన యువకులు 40 మంది బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మంచి రెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ..అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరగాలంటే అది బీఆర్ఎస్‌తోనే సాధ్యం అని అన్నారు. అందుకే ఇతర పార్టీల వారు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. నియోజక వర్గంలోని ప్రతి ఓటరు కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచి రెడ్డి కిషన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో నాలుగవ సారి అసెంబ్లీకి పంపడంలో భాగ స్వాములు కావాలని అన్నారు. పార్టీలో చేరిన వారిలో జొన్నల గడ్డ వెంకటేష్, ఇస్మాయిల్, సల్మాన్, విష్ణు, భిక్షపతి, రమేష్, దత్తాత్రేయ తదితరులు చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు బెల్లీ గోపాల్, జొన్నల గడ్డ అనిల్, నాయకులు మావిల్ల వెంకటేష్, వార్డు సభ్యులు రమావత్ శంకర్, కోట, ముచ్చర్ల భాస్కర్, జగదీష్, మదు, శంకర్, సురేష్ తదితరులు ఉన్నారు

బీజేపీలో చేరికలు

నవతెలంగాణ-శంషాబాద్
బీజేపీ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం హమీదుల్లానగర్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు యువకుల తో పాటు కవేలిగూడ గ్రామానికి చెందిన యువకులు బీజేపీ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పై విశ్వాసంతో ప్రజలు పార్టీలో చేరుతున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

- కాంగ్రెస్ వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్



నవతెలంగాణ- ధారూర్

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని మా జీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. ఆది వారం ధారూర్ మండల పరిధిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో గడ్డమీద గంగారం నర్సాపూర్ కొండాపూర్ కలాన్ ధర్మాపూర్ మున్నూరు సోమవారం గ్రామాల లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ మంత్రి మాట్లాడుతూ..గరీబోళ్ల పార్టీ కాంగ్రెస్, దోచుకునే పార్టీ బీఆర్ఎస్ అని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ దెప్పి పొడిచారు. మోమిన్‌పేట్ మండల పరిధిలోని నిరుపేద రైతుల భూములను ధరణి పోర్టల్ ద్వారానే టిఆర్ఎస్ ప్రభుత్వం లాక్కుంది అని ధ్వజమెత్తారు. తుక్కుగూడ భారీ బహిరంగ సభలో సభాముఖంగా సోనియా గాంధీ 6 గ్యారంటీ డిక్లరేషన్ల గురించి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కు మార్ పూసగుచ్చినట్లు రు ద్రారం గ్రామ ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రె టరీ రఘువీరారెడ్డి, మాజీ జెడ్పిటిసి పట్లోళ్ల రాములు, హనుమంత్ రెడ్డి, బాబు ఖాన్ అల్లిపూర్ గ్రామ మాజీ సర్పంచ్ హమ్మయ్య కాంగ్రెస్ సీనియర్ సర్పంచులు అనిల్ పాండు, మున్నూరు సోమవారం ఎంపీటీసీ రవి, గోవర్ధన్, చాకలి కొండయ్య, పట్లోళ్ల బలవంత్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ లింగంపల్లి అశోక్ ముది రాజ్ సోషల్ మీడియా మండల సిద్ధయ్య ముదిరాజ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో కొనసాగుతున్న చేరికలు



నవతెలంగాణ-ఆమనగల్

కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా కాంగ్రెస్‌లో చేరికల పరంపర కొనసాగుతుందని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్ తెలిపారు. ఆదివారం కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీచ్యా నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా వారిని గూడూరు శ్రీనివాస్ రెడ్డి, యాట నర్సింహ ముదిరాజ్ తదితరులతో కలిసి కసిరెడ్డి నారాయణరెడ్డి కండువాలతో పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, కోఆప్షన్ సభ్యులు జహంగీర్ బాబా, సీనియర్ నాయకులు హన్మా నాయక్, భాస్కర్ రెడ్డి, సత్యం యాదవ్, యాదగిరి రెడ్డి, వేణు పంతు లు, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండలంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటోను డీసీఎం వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. సీఐ శివ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం కడ్తాల్ మండలంలోని న్యామతాపూర్ గ్రామా నికి చెందిన పండ్ల వ్యాపారి గోపాల్ దాస్ కృష్ణయ్య అతని భార్య సుజాత కుమారుడు విజయకుమార్ ముగ్గురు జామకాయల నిమిత్తం ఆటోలో ముద్విన్ గ్రామానికి వెళ్తుండగా కడ్తాల్ టోల్ గేట్ సమీపంలో జాతీయ రహదారిపై హైదరాబాద్ వైపు నుంచి వస్తున్న డీసీఎం వాహనం డ్రైవర్ అజాగ్రత్తతో ఆటోను వెనుక నుంచి బలంగా ఢీకొంది. దీంతో ఆటోలో ఉన్న కృష్ణయ్య (47) తీవ్ర రక్త గాయాలకు గురికాగా చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా అప్పటికే అతను మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. ఈమేరకు మృతుని భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

చెక్ పోస్ట్‌ల వద్ద నిరంతరం డేగ కన్ను ఉండాలి



- జిల్లా అడిషనల్ ఎస్పి రవీందర్ రెడ్డి

నవతెలంగాణ- తాండూరురూరల్

చెక్ పోస్ట్‌ల వద్ద నిరంతరం డేగ కన్ను ఉండాలని వికారాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ. రవీందర్ రెడ్డి అన్నారు. చెక్‌పోస్టును స్పెషల్ బ్రాంచ్ సిఐ రాజు కరణ్ కోట ఎస్సై మధుసూదన్ రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ.. కర్ణాటక, తెలంగాణ పోలీసులు సమన్వ యంతో పనిచేయాలన్నారు నిరంతరం వచ్చే ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలన్నారు సీసీ కెమెరాలు కమిషనర్ కార్యాలయానికి అనుసంధానం ఉంటాయని. ఎప్పటికప్పుడు వాటిని పర్యవేక్షించుకోవాలన్నారు. తనిఖీలో పట్టుబడ్డ నగదును వెంటనే డిపాజిట్ చేయాలన్నారు. రూ 50 వేల కంటే ఎక్కువ డబ్బులు ఎవరూ కూడా తీసుకెళ్లే అనుమతి లేదన్నారు.

ప్రముఖ న్యాయవాది సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, చిట్లపల్లి మధుసూదన్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరిక



నవతెలంగాణ-కొడంగల్

మధుసూదన్ రెడ్డి ఇంటికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసిన మంత్రి పట్నం మహేందర్ రెడ్డి పార్టీ లోకి ఆహ్వానించారు.అందుకు స్పందించిన మధుసూదన్ రెడ్డి పార్టీ మారేందుకు నిర్ణయించాగాబీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మహేందర్ రెడ్డి.పార్టీ లో చేరిన మధుసుధన్ రెడ్డి కొడంగల్ లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి గెలుపుకు కృషి చేస్తు న్నారు.సీనియర్ నాయకులు మధుసూదన్ యాదవ్, సహకార సంఘం చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, సర్పంచ్ కాశప్ప నరోత్తం రెడ్డి, రాహుల్ యాదవ్, నందరం పవన్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్



నవతెలంగాణ-కోట్‌పల్లి

మండల పరిధిలోని ఎన్కేపల్లి సర్పంచ్ బారతమ్మ ప్రభాకర్ రెడ్డి, మాజీ మంత్రి కాంగ్రెస్ వికారాబాద్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరి ఆయన చేతుల మీదుగా కండువా కప్పుకున్నారు

ముచ్చింతలో తోకల శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని బీజేపీ విస్తృతప్రచారం



నవతెలంగాణ-శంషాబాద్

రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ నాయకులు ఆదివారం మండల పరిధిలోని ముచ్చింతల్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు తోకల శ్రీనివాస్ రెడ్డి గెలిస్తే చేపట్టబోయే అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి బిసి ముఖ్యమంత్రి విషయంపై విస్తతంగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు చిటికెల వెంకటయ్య జిల్లా కార్యదర్శి వడ్డే చంద్రయ్య మండల ఉపాధ్యక్షులు కడల మహేందర్, ఉప సర్పంచ్ గండు రాజు బీర్ల పెంటయ్య, లక్ష్మయ్య, కారుకొండ ప్రదీప్, కడల రాజు, రవీందర్, తిరుపతి, శ్రీనివాస్, సుభాష్, రంజిత్ శ్యామ్, శివ, జగన్, కష్ణ తదితరులు పాల్గొన్నారు.

'హస్తం గుర్తుకు ఓటెయండి 6 గ్యారెంటీలు పొందండి'



నవతెలంగాణ-తాండూర్ రూరల్

హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబడ్డ బుయ్యని మనోహర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆదివారం జనవర్తి రామలింగేశ్వర ఆలయ చైర్మన్ ప్రవీణ్ గౌడ్. గుంత బాస్‌పల్లి సర్పంచ్ జగదీష్ అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తాండూరు మండలం ఎల్మకన్నా బిజ్వార్ కోటబాస్‌పల్లి గ్రామాలో ప్రచారాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ..హస్తం గుర్తుకు ఓటు వేసి ఆరు గ్యారెంటీలను పొందాలన్నారు కార్యక్రమంలో బిజ్వార్ ఉపసర్పంచ్ రమేష్ మిట్ట వాస్పల్లి ఉపసర్పంచ్ గోవింద్ పార్టీ నాయకులు చంద్రవంచ విజయ్ కుమార్ ఉన్నారు.

మాడుగులలో బీఎస్పీ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-మాడ్గుల

మండలంలోని అందుగుల గ్రామంలో బీఎస్పీ కల్వకుర్తి అడ్వైజర్ కాటేపాక సురేష్ బహుజన్ ఆధ్వర్యంలో పార్టీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బహుజనులు ఆత్మగౌరవంతో బతకాలంటే బహుజన రాజ్యం రావాలన్నారు. దొరల రాజ్యం పోయి బహుజన రాజ్యం రావాలంటే బీఎస్పీ ఏనుగు గుర్తు పై ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు బద్ది వెంకటేష్, పోలె మహేష్, మండల అధ్యక్షుడు కొండల్ యాదవ్, బద్ది రాజు , సాయి బాబా, బావాజీ శంకర్, నవీన్, కోరేటి సునీల్, తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

తెలంగాణలో హస్తం గెలుపు ఖాయం





- కాంగ్రెస్ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరు
- షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్

నవతెలంగాణ-కేశంపేట

తెలంగాణ రాష్ట్రంలో హస్తం గెలుపు ఖాయమని, బీఆర్ఎస్ చేస్తున్న మోసపూరిత హామీలు, అరాచక పాలనకు విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతుండడమే ఇందుకు నిదర్శనమని షాద్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు. కేశంపేట మండల అధ్యక్షులు గూడ వీరేశం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ప్రచార కార్యక్రమానికి వీర్లపల్లి శంకర్ తోపాటు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, కేశపేట జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్ పాల్గొని మాట్లాడారు. మండల పరిధిలోని పుట్టోనిగూడ గ్రామ ఉప సర్పంచ్ లావణ్య కృష్ణ, పోల్కోనిగుట్ట తండా, తెల్ల పలుగు తండా, గుడిసెల తండా సీనియర్ నాయకులు భాస్కర్ నాయక్, ప్రవీణ్, జె రాజు, పి రాజు, చందు, యాదయ్యతో పాటు150 మంది ముఖ్య కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి వారు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామీణ ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందాయని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపట్టిపోయిందని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తమ కుటుంబానికి పదవులు చక్కబెట్టుకోవడం తప్ప నిరుద్యోగ యువతకు ఒరగబెట్టింది ఏమీ లేదని ఆరోపించారు. బీఆర్ఎస్ చేస్తున్న మోసాన్ని తిప్పికొట్టేందుకు కాంగ్రెస్ పార్టీ విశ్వరూపాన్ని ప్రదర్శిస్తున్నదని, ఇక కాంగ్రెస్ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరని వచ్చే ఎన్నికలలో ఘన విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తనను ఆశీర్వదించి హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించి షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని ప్రజలను కోరారు.

కేసీఆర్‌ను గద్దె దించేందుకు ఏకం కావాలి

మోసపూరిత హామీలతో అధికారం చేబట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని కేసీఆర్‌ను గద్దె దించేందుకు సబ్బండ వర్గాలు ఏకం కావాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి పిలుపునిచ్చారు. కేంద్రంలో,రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మేనిఫెస్టోలో పేర్కొన్న 6 గ్యారంటీలను అమలు చేస్తుందని తెలిపారు. ప్రజాసేవ కోసం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరపల్లి శంకర్‌ను హస్తం గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు సదానందం, నాయకులు భాస్కర్ గౌడ్, తుమ్మల గోపాల్ ముదిరాజ్, శ్రీధర్ రెడ్డి, సురేష్ రెడ్డి, పెంటయ్య ముదిరాజ్, రమేష్, దంగు శ్రీను, రూప్ల నాయక్, మల్లేష్, భాస్కర్, ఎల్లయ్య, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.





‘బీఆర్ఎస్ గెలిపించాలి’

నవతెలంగాణ-గండిపేట్

బీఆర్ఎస్‌ను గెలిపించాలని నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్నారు. నార్సింగి మున్సిపాలిటీలోని కోకాపేట్‌లో మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహా, కౌన్సిలర్ శివారెడ్డి, వైస్ చైర్మన్ వెంకటేశ్ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న పథకాలను వివరించారు. నార్సింగి కౌన్సిలర్ పత్తి శ్రీకాంత్‌రావ్, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్ నాయకులతో కలిసి ఎమ్మెల్యేను గెలిపించాలని ప్రచారం చేశారు. హైదర్షాకోట్ గ్రామంలో డిప్యూటీ మేయర్ సమక్షంలో కార్పొరేటర్లు జోరుగా ప్రచారం చేశారు. మణికొండ మున్సిపాలిటీలోని నాయకులు, కౌన్సిలర్లు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను గెలిపించాలని కోరారు. అపార్టుమెంట్ విల్లాస్ ఆసోసియేషన్ సభ్యులు, బిల్డర్స్‌తో కలిసి బీఆర్ఎస్ నాయకులు సమావేశాలను ఏర్పాటు చేసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు మద్దతు ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







సబితమ్మను ముచ్చటగా మూడోసారి గెలిపించాలి

- అభివృద్ధికి బాటలు వేయాలి
- మహేశ్వరం మార్కెటింగ్ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-కందుకూరు

ముచ్చటగా మూడవసారి బీఆర్ఎస్ అభ్యర్థి సబితమ్మను గెలిపించాలని మహేశ్వరం మార్కెటింగ్ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కందుకూరు మండల్ కందుకూరు గ్రామంలో గడపగడపకూ వెళ్లి బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలే సబితమ్మను మరోసారి గెలిపిస్తాయన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మండలాధ్యక్షులు మన్నెజయేందర్, ఎంపీటీసీ సురసాని రాజశేఖర్ రెడ్డి, కందుకూరు గ్రామ అధ్యక్షులు కొమ్ము గళ్ళ రాములు చిర్ర సాయిలు, లక్ష్మీనరసింహారెడ్డి, ఆనంద్ రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్ ఇంజమూరి రామచంద్రారెడ్డి. సామ మహేందర్ రెడ్డి, కాకి రాములు, ఢిల్లీ శ్రీధర్, కాకి రవీందర్, దీక్షిత్ రెడ్డి, వెంకటేశ్, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కేటీఆర్ సభకు తరలి వెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-కేశంపేట

షాద్‌నగర్ పట్టణంలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీ రామారావు కార్నర్ మీటింగ్‌కు కేశంపేట మండలం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీ ఎత్తున తరలివెళ్లారు. మండలంలోని ప్రతి గ్రామం నుంచి గ్రామ కమిటీ అధ్యక్షుల ఆధ్వర్యంలో ముందుగా బీఆర్ఎస్ శ్రేణుల వాహనాలన్నీ మండల కేంద్రానికి చేరుకున్నాయి. మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి, బాణ సంచాలను పేల్చి షాద్‌నగర్ పట్టణానికి బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్‌లో కాంగ్రెస్‌ను గెలిపించాలి

- బీఆర్ఎస్‌ను చిత్తుగా ఓడించాలి
- కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-గండిపేట్



రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షులు క్యాతం అశోక్‌యాదవ్ పిలుపునిచ్చారు. అదివారం నార్సింగి మున్సిపాలిటీలో కాంగ్రెస్ తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 9 సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ చేసిందేమీ లేదన్నారు. ప్రజా సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. ఇందిరమ్మ రాజ్యం కోసం ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు క్యాతం అశోక్‌యాదవ్ , రాము, జల్లి వెంకటేష్, కిరణ్‌కుమార్, వినోద్‌కుమార్, నాయకులు మహిళలు , కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలి





- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- విజయవంతమైన ప్రజా ఆశీర్వాద సభ
- అయిదు వేల కోట్లతో కల్వకుర్తి అభివృద్ధి
- కడ్తాల్‌లో బీఆర్ఎస్ శ్రేణుల భారీ ర్యాలీ



నవతెలంగాణ-ఆమనగల్

ఇతర పార్టీలు ఇచ్చే డబ్బులు తీసుకొని బీఆర్ఎస్‌కు మాత్రం ఓటు వేయాలని రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆమనగల్ పట్టణంలో కల్వకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జ్ గోలి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రజా ఆశీర్వాద సభ విజయవంతమైంది. సమావేశానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో ప్రజలను మభ్య పెట్టేందుకు డబ్బు సంచులతో తిరుగుతున్న ఆయా పార్టీలతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఢిల్లీ గులాములు కావాలో తెలంగాణ బిడ్డలు కావాలో రేపు జరగబోయే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలే నిర్ణయిస్తారని చెప్పారు. ఎమ్మెల్యే కోరిక మేరకు ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడగానే ఆమనగల్‌లో అవసరమైన కార్యాలయాలు, వెల్జాల్, గట్టు ఇప్పలపల్లి, రఘపతి పేట తదితర గ్రామాలను మండల కేంద్రాలుగా ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచిన జైపాల్ యాదవ్‌ను మరోసారి గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను ఆయన వేడుకున్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 5 వేల కోట్ల నిధులతో కల్వకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచిన తనను మరోసారి ఆశీర్వదించి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుకగా పంపాలని పేర్కొన్నారు.



కడ్తాల్‌లో బీఆర్ఎస్ శ్రేణుల భారీ ర్యాలీ

ఆమనగల్ పట్టణంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొనేందుకు కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సందర్భంగా కడ్తాల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సమావేశంలో మిషన్ భగీరథ వైస్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్, జడ్పీటీసీ సభ్యులు నేనావత్ అనురాధ పత్య నాయక్, జర్పుల దశరథ్ నాయక్, విజితా రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, ఎంపీపీ తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్, వైస్ ఎంపీపీలు జక్కు అనంత్ రెడ్డి, ఆనంద్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మెన్ ఎడ్మ సత్యం, ఏఎంసీ చైర్మెన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మెన్ తోట గిరి యాదవ్, సర్పంచ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మి నరసింహ రెడ్డి, సర్పంచ్లు సోనా శ్రీను నాయక్, తులసి రామ్ నాయక్, సులోచన సాయిలు, ఎంపీటీసీలు దోనాదుల కుమార్, నిట్ట మంగమ్మ నారాయణ, లచ్చిరామ్ నాయక్, బొప్పిడి గోపాల్, మంజుల చంద్రమౌళి, బీఆర్ఎస్ అధ్యక్షులు పొనుగోటి అర్జున్ రావు, నేనావత్ పత్య నాయక్, కంబాల పరమేష్, కుమ్మరి శంకర్, రైతు సమన్వయ అధ్యక్షులు నిట్ట నారాయణ, జోగు వీరయ్య, నాయకులు సయ్యద్ ఖలీల్, జహంగీర్, ఇర్షాద్, చుక్క నిరంజన్ గౌడ్, చలిచీమల సతీష్ పాల్గొన్నారు.

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ రుణం తీర్చుకోవాలి



- కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి
- ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న కసిరెడ్డి
- నిత్యం వేల సంఖ్యలో పార్టీలో చేరుతున్న ప్రముఖులు

నవతెలంగాణ-ఆమనగల్

తెలంగాణ ప్రజల కలలను సాకారం చేసిన కాంగ్రెస్‌కు అండగా నిలవాలని కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని పలు గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాయ మాటలతో మోసం చేసి మరోసారి గద్దెనెక్కాలని చూస్తున్న బీఆర్ఎస్ ఆటలు ఇక సాగవన్నారు. ఇందిరమ్మ హయాంలో నిరుపేద కుటుంబాలకు ఇచ్చిన అసైన్డ్ భూములను ధరణితో దర్జాగా గుంచుకున్న విషయాన్ని గుర్తించి తగిన బుద్ధి చెప్పాలని ఆయన ఓటర్లను చైతన్యం పరిచారు. ఎన్నికల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సోనియా గాంధీ ప్రకటించిన గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని ఆయన చెప్పారు. ముఖ్యంగా విద్యా వైద్యం ఉపాధి అవకాశాలను మెరుగు పరచడమే కాంగ్రెస్ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు హన్మా నాయక్, భాస్కర్ రెడ్డి, యాదగిరి రెడ్డి, జహంగీర్ అలి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్దెలకుంట తాండాలో గడప గడపకు కాంగ్రెస్

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న మద్దెల కుంట తాండాలో సర్పంచ్ భారతమ్మ విఠలయ్యగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వేడుకున్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్, కాంగ్రెస్ అధ్యక్షులు జనార్దన్ గౌడ్, మాజీ సర్పంచ్ కుమ్మరి యాదయ్య, సీనియర్ నాయకులు పారేషా, కుమ్మరి సంతోష్, నరసింహ గౌడ్, రామచంద్రయ్య గౌడ్, నరసింహ, సాయిలు గౌడ్, రమేష్, శంకరయ్య, మార్చె నరసింహ, నరేష్, మహమ్మద్, శ్రీశైలం, వినోద్, రాకేష్, చింటూ, సాయి, శివ పాల్గొన్నారు.







దొరల పాలనను అంతం చేయాలి

- బండ్లగూడలో బీజేపీ ప్రచారం
- రాజేంద్రనగర్ బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-గండిపేట్

దొరల పాలను అంతం చేయాలని రాజేంద్రనగర్ బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేపీని గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ అధ్యక్షులు మహేష్‌యాదవ్, నాయకులు మల్లారెడ్డి, శేఖర్‌ముదిరాజు, నవీన్‌రెడ్డి, నవీణ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు సీపీఐ(ఎం) ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయండి

- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు
- ఇబ్రహీంపట్నం వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో సమావేశం
- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ

నవతెలంగాణ-యాచారం



నేడు ఇబ్రహీంపట్నంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్లో సీపీఐ(ఎం) ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ కోరారు. ఆదివారం ఆయన ప్రకటనలో మాట్లాడుతూ ఈ సమావేశానికి సీపీఐ(ఎం) పొలిటిబ్యూరో సభ్యులు బీవీ రాఘవులు హాజరవుతున్నట్టు తెలిపారు. ఇబ్రహీంపట్నం సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్య గెలుపునకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాఘవులు దిశా నిర్దేశం చేస్తారని చెప్పారు. సోమవారం ఉదయం 10 గంటలకు ఇబ్రహీంపట్నం వైష్ణవి గార్డెన్‌లో సీపీఐ(ఎం) కార్యకర్తల, నాయకుల సమావేశం ఉంటుందని వివరించారు. ఈ సమావేశాన్ని దృష్టిలో పెట్టుకొని సీపీఐ(ఎం) పార్టీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరుకావాలని నరసింహ కోరారు. పెద్ద మొత్తంలో సీపీఐ(ఎం) శ్రేణులు హాజరై ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన పేర్కొన్నారు.



క్రీడ రంగంలో రాణించాలి

నవతెలంగాణ-గండిపేట్



క్రీడా రంగాల్లో రాణిస్తున్న యువతను ప్రోత్సహించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బ్యాగరి విష్ణువర్ధన్ అన్నారు. ఆదివారం నార్సింగి మున్సిపాలిటీలోని వట్టినాగులపల్లి గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడా కారులకు సొంత ఖర్చులతో క్రీడ దుస్తులు, వాలీబాల్ సామాగ్రిని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాలీబాల్, క్రికెట్ వంటి క్రీడల్లో రాణించి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించి మంచి విజయాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు పర్వేద రాజు, మాజీ వార్డు సభ్యులు విష్ణు, బక్కని సాయికుమార్, బెంజీమాన్, విక్రమ్, మైలారం రాజేష్, శ్రవణ్‌కుమార్, మహేందర్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

'మంచిరెడ్డి గెలుపును ఎవరు ఆపలేరు'



నవతెలంగాణ-తుర్కయంజాల్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరని రంగారెడ్డి జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యలు అన్నారు. ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి 21 వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి పథంలో ఉందంటే కిషన్ రెడ్డి పుణ్యమే అన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెవుల దశరథ, నాయకులు కొత్తకుర్మ కార్తీక్, విజయానంద్ రెడ్డి, గుండ ధనరాజ్,కొంతం యాదిరెడ్డి, టీ ఎన్‌దాస్‌గౌడ్, వస్పరి బాబయ్య, మేతరి అశోక్, ఆర్ల కృష్ణ, మేతరి శంకర్, సుధాకర్, కొమ్మని దయానంద్, కొత్తకుర్మ శ్రీశైలం,బొడ్డు శ్రీనివాస్, పవన్, రవీందర్, చందు, తదితరులు పాల్గొన్నారు.

చాప కింద నీరులా ప్రచారం

- బీసీ, ఎస్సీ, ఎస్టీల క్షేమమే ప్రధాన ఎజెండా
- బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీలకు సవాల్‌గా మారిన డీఎస్పీ అభ్యర్థి రవీందర్

నవతెలంగాణ -ఆదిభట్ల



ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల్లో డీఎస్పీ అభ్యర్థి రవీందర్ చాప కింద నీరులా ప్రచారం చేస్తున్నారు. ఎలాంటి హడావిడి లేకుండా ఇతర పార్టీలు చెప్పే మోసపూరిత హామీలను నమ్మవద్దు అంటూ తమ పార్టీ నియమాలను, లక్ష్యాలను ప్రజలకు వివరిస్తున్నారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన అనుభవం, మంగల్‌పల్లి గ్రామం కావడంతో పాటు ప్రజలలో మంచి పేరు గుర్తింపు ఉంది. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో గెలుపు కోసం అన్ని పార్టీలు ప్రచారం ముమ్మరం చేశాయి. బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్, కాంగ్రెస్ అభ్యర్థి అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఈ రెండు పార్టీలను ఢీ కొట్టడానికి ధర్మ సమాజ్ పార్టీ నుంచి రవీందర్ కూడా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

కాంగ్రెస్‌లోకి పొట్టి ఐలయ్య



నవతెలంగాణ-ఆదిభట్ల

ఆదిభట్ల మున్సిపాలిటీ ఎంపీ పటేల్‌గూడ గ్రామానికి చెందిన ఇబ్రహీంపట్నం మాజీ జడ్పీటీసీ పొట్టి ఐలయ్య బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఆదివారం పటేల్‌గూడలోని ఐలయ్య నివాసంలో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఐలయ్యకు రంగారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అన్నారు. ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ గెలుపునకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో ఇబ్రహీంపట్నం మాజీ జడ్పీటీసీ మహిపాల్, కొత్త కుర్మ శివకుమార్, ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షులు గౌని బాల్‌రాజ్‌గౌడ్, పటేల్‌గూడ గ్రామ అధ్యక్షులు పాశం సురేందర్, డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ పొట్టి రామ్ కళ్యాణ్, కార్య కర్తలు పాల్గొన్నారు.

మహేశ్వరం గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తాం

- రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అధికారం
- గెలుపును ఎవరు ఆపలేరు
- విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- బీఆర్ఎస్ యువ గర్జన
- భారీగా తరలివచ్చిన యువత



నవతెలంగాణ- కందుకూరు

దేశంలో ఎక్కడలేని యువశక్తి బీఆర్ఎస్‌కే ఉందని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం జిల్లెల్లగూడ స్వాగత్ గ్రాండ్ లలితానగర్ చౌరస్తాలోలో బీఆర్ఎస్ యువగర్జన సభ నిర్వహించారు. చందనం చెరువు కట్టమీద చేవెళ్ల ఎంపీ రంజీత్ రెడ్డితో కలిసి భారీ ర్యాలీని ప్రారంభించారు. వేలాది మందితో కలిసి పాద యాత్రగా సభాస్థలికి సబితమ్మ చేరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ 'నాడు ఉద్యమంలో ముందున్నాం. నేడు తెలంగాణ పునర్నిర్మాణంలోనూ బీఆర్ఎస్‌తోనే ఉంటాం. ఓ యువతా మేలుకో.. నీ పార్టీని ఏలుకో..' అన్న నినాదంతో తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ బీఆర్ఎస్‌ను గెలిపిస్తామని ఎలుగెత్తి చాటాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం యువత పక్షపాతి అన్నారు. విద్యార్థి, యువజనులను అక్కున చేర్చుకొని చట్టసభలకు పంపినదే కేసీఆర్ అన్నారు. యూనివర్సిటీల నుండి అసెంబ్లీ, పార్లమెంటుతో పాటు పలు కార్పొరేషన్లు, కమిషన్‌లకు, మేయర్లుగా విద్యార్థి, యువజన నేతలకు అవకాశం ఇచ్చారన్నారు. యువజన సంక్షేమానికి పెద్ద పీట వేశామన్నారు. ఇప్పటికే లక్ష 60 వేల ఉద్యోగాల భర్తీ చేశామన్నారు. మరో 70 వేల భర్తీ ప్రక్రియ వివిధ దశల్లో ఉందని అన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు అన్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం 9 ఏండ్లలో 18 కోట్ల ఇవ్వాల్సి ఉండగా ఇప్పటివరకు ఇచ్చింది సున్నా అని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం దేశంలో ఒక్క ఉద్యోగం ఇవ్వకపోగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేస్తూ లక్షలాది మంది ఉద్యోగులను రోడ్డు పాలు చేస్తుందన్నారు. దేశంలో నిరుద్యోగం పెరిగిందన్నారు. బీజేపీ ప్రభుత్వం వచ్చాక ఐటీఐఆర్ రద్దు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ వాళ్లు ఫ్యాక్స్ కాన్ ను రద్దు చేస్తారని అన్నారు. బీఆర్ఎస్ హయంతోనే యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు వచ్చాయని తెలిపారు. వేలాది మందికి 20 లక్షల ఓవర్సీస్ స్కాలర్ షిప్‌లు ఇస్తూ విదేశీ విద్యను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో అభివృద్ధి యువతకే దక్కుతాయని తెలిపారు. విదేశాలకు దీటుగా హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందిందని తెలిపారు.

ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ భారీగా తరలివచ్చిన అశేష యువతను చుస్తే మహేశ్వరంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమైందన్నారు. యువత అనుకుంటే సాధించలేనిది ఏమి లేదని, సబితా ఇంద్రారెడ్డి గెలుపులో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి సబితా ఇంద్రారెడ్డినీ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. జడ్పీ చైర్ పర్సన్ తీగల అనితా రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం యువజన సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఎక్కడా చూసిన గులాబీ జెండాలే రెపరేపలాడుతున్నాయని తెలిపారు. మహేశ్వరం గడ్డపైన బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలి అన్నారు. మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. యువ నేత పి కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ ఒక్క పిలుపుతో వేలాదిగా తరలివచ్చిన యువతి, యువకులకు ధన్యవాదాలు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలబడటం శుభ పరిణామం అన్నారు. భారీగా మహేశ్వరం నియో జకవర్గ అభివృద్ధి ప్రదాత సబితమ్మనే గెలిపించి, అభివృద్ధిని కొనసాగిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.





కాంగ్రెస్‌లో భారీ చేరికలు

నవతెలంగాణ-పరిగి

దోమ మండలం కిష్టాపూర్ నుంచి పెద్దఎత్తున బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. దోమ మండలం దిర్సంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, పూడూరు మండలం మన్నెగూడ నుంచి 30 మంది బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలను చూసి పార్టీలో చేరుతున్నారని అన్నారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ గ్రామ పీఏసీఎస్ వైస్ చైర్మన్ శంకరయ్య గౌడ్, గ్రామ ఉపాధ్యక్షుడు నరేష్ వాల్మీకి, సదర్ శివ యాదవ్,సత్యం సదర్, ఎస్ఎంసీ చైర్మన్ యాదయ్యగౌడ్, ప్రతాప్‌గౌడ్, భరత్ గౌడ్, చంద్రయ్య వాల్మీకి, అశోక్ వాల్మీకి, రవి వాల్మీకి పాల్గొన్నారు.



పరిగి మండలం సుల్తాన్పూర్ గ్రామ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, ఉప సర్పంచ్ సాబెర్, మైనార్టీ నాయకులు షోయబ్ అధ్వర్యంలో సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన యువత 30మంది కాంగ్రెస్‌లో చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి, డీసీసీ అధ్యక్షులు టి.రామ్మోహన్ రెడ్డి సమక్షంలో వీరు పార్టీలో చేరారు. వీరికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



కాంగ్రెస్‌లో చేరిన సుల్తాన్పూర్ గ్రామ యువత

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-తుర్కయంజాల్



బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు 9వ వార్డు అధ్యక్షుడు ధనుంజయ గౌడ్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరని ఇల్లు లేదంటే అతిశయోక్తి కాదని అన్నారు. మరోసారి తనను గెలిపించాలని కోరారు. డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, మాజీ సర్పంచ్‌లు కందాడ లక్ష్మారెడ్డి, మేతరి అంజయ్య, నాయకులు కొండూరు వెంకటేష్, జొన్నాడ సుదర్శన్ రెడ్డి, సంగెం నర్సింహ, అల్ దాస్ యాదగిరి, కామేటి రమేష్, సిలోజు రాజుచారి, శ్యామల సురేష్, పెద్దింటి సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లిలో గులాబీ జెండా ఎగురవేస్తాం

- కార్పొరేటర్ శ్రీకాంత్

నవతెలంగాణ-మియాపూర్

శేరిలింగంపల్లిలో భారీ మెజార్టీతో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. ఆదివారం డివిజన్‌లోని పలు కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీని భారీ మెజారిటీతో గెలిపించుకోవడానికి మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్, నడిగడ్డ తండా కాలనీలలో పాదయాత్ర చేసినట్టు తెలిపారు. ఇంటింటికీ వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ శ్రీకాంత్